www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
20
శనివారం ○ 19-8-2017



- ప్రజలకు జమ్మికుంట పోలీసుల స్నేహహస్తం
- మోడల్ పోలీస్ స్టేషన్ రూపకల్పన
- 61 సీసీ కెమెరాలు, టీవీలతో కమాండ్ కంట్రోల్ రూం



స్టేషన్‌లోని కార్యాలయ గది

ఎల్లప్పుడూ మీకోసం..మీ వెంటే..

FOR YOU..WITH YOU.. ALWAYS...

పోలీస్ స్టేషన్లు మారుతున్నాయి.. ఫ్రెండ్లీ పోలీస్‌లో భాగంగా పలు సంస్కరణలు అమలవుతున్నాయి.. ఈ నేపథ్యంలో జమ్మికుంటలో మోడల్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఆహ్లాదకరమైన గార్డెన్, అడుగడుగునా నూతనత్వం, జవాబు దారీతనం ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఠాణాలోకి అడుగుపెట్టగానే డియర్ సిటిజన్ వెల్‌కం టు పోలీస్ స్టేషన్ అనే బోర్డు స్వాగతం పలుకుతుంది.. లోపలికి వెళ్లగానే 'ఫర్ యు.. విత్ యు.. ఆల్వేస్' అనే నినాదం కనిపిస్తుంది.. ఇంకొంచెం ముందుకు వెళితే కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసిన రిసెప్షన్‌లో బాధ్యులు ఫిర్యాదుదారులకు సహాయమందించడానికి సిద్ధంగా ఉంటారు. వచ్చిన వారి పనిని తెలుసుకుని ఎవరిని కలవాలో సూచిస్తారు.. ఈ స్టేషన్‌లో పోలీసుల చొక్కాలపై నేమ్‌ప్లేట్‌లే కాకుండా వారు కూర్చుండే స్థానాల్లో టేబుళ్లపై వారి ఫొటో పేరుతో సహా ముద్రించిన బోర్డులుంటాయి... అందమైన కప్‌బోర్డుల్లో సంవత్సరాల వారీగా, నెలలవారీగా అమర్చిన ఫైల్స్ దర్శనమిస్తాయి... జిల్లాలోని కరీంనగర్ త్రీ టౌన్, రామడుగు పోలీస్ స్టేషన్లను ఇదే విధంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారు..

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

6లో





భాషకందని భావం..

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

20లో

ప్రభుత్వ మెడికల్ కళాశాల కోసం

ఆందోళనను కొనసాగిస్తాం..

- పలు రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం
- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

7లో



సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

గణేశ్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు...

కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

3లో



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్...

దసరా నుంచి ఇంటింటికి

24/7 మంచినీరు

- పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి
- రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి 'ఈటల'
- 'అర్బన్ మిషన్ భగీరథ'కు శ్రీకారం

- కరీంనగర్ టౌన్

3లో



పనులను ప్రారంభిస్తున్న మంత్రి ఈటల,ఎమ్మెల్యే గంగుల

దోమల నివారణ

చర్యలు చేపడుతున్నాం

● డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా మలేరియా అధికారి



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లా వ్యాప్తంగా దోమల నివారణకోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్నాం. అలాగే మలేరియా అధికంగా ప్ర బలే గ్రామాల్లో ముందస్తు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం. పారిశుధ్యంపైప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో దోమల నివారణ కార్యక్రమాలు చేపడుతున్నారా...?

చంద్రశేఖర్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న 13 మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో దోమల నివారణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రస్తుతం గ్రామాల్లో మురికి కాలువలు, నీటి గుంతలు లేకుండా ఇప్పటి నుండే చర్యలు తీసుకుంటున్నాం. వర్షాలు పడితే నీరు నిల్వ కుండా చూసున్నాం. నీరు అధికంగా ఉండే ప్రాంతాల్లో దోమణ నివారణ కోసం మందులను స్ప్రే చేయిస్తున్నాం. నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడంతో సెప్టిక్ ట్యాంక్ గొట్టాలకు దోమ తెరల గ్లౌజులను వేయించేందుకు ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : రక్త నమూనాలు సేకరిస్తున్నారా..?

చంద్రశేఖర్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధారంగా జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్తనమూనాలను సేకరిస్తున్నాం. గ్రామంలో గ్రామ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు కలిసి ప్రతినెల 25 మందికి రక్త నమూనాలు సేకరించే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాం.ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రక్త నమూనాలను సేకరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తున్నారా...?

చంద్రశేఖర్ : మలేరియా నివారణ కోసం జిల్లాలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయితీరాజ్, రెవెన్యూ, గ్రామ ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను ముందస్తుగా చేపడుతున్నాం. వర్షాకాలంలో దోమలు విజృంభిస్తాయని ముందస్తుగా ప్రజలు రక్షణ చర్యలను తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నాం. మలేరియా ప్రబలిన గ్రామాల్లో ముందస్తుగా అవగాహన కల్పిస్తే ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడంతో పాటు ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలు లేకుండా చూసి అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయా...?


చంద్రశేఖర్ : జిల్లావ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేశాం. గతం సంవత్సరం మలేరియా ప్రబలినా ప్రాంతాల్లో ముందస్తుగా వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నాం. పాతలిస్టు ఆధారంగా జ్వర పీడితులకు రక్త నమూనాలు సేకరిస్తున్నాం.

కురులు... మగువలకు సిరులు..


● మారుతున్న అతివల హెర్ స్టైల్

● శుభకార్యాలు...పండుగ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: అతివలు తమ కురులను అల్లుకోవడంతోనే సరిపెట్టడం లేదు. ఆధునికతను జోడించి రకరకాల డిజైన్లతో తమ ముఖాకృతికి అనుగుణంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఆడపడుచులు అంటేనే అందం అన్నట్లుగా ముస్తాబవుతున్నారు. చీరకు తగ్గట్లు రకరకాల బ్లౌజ్ డిజైన్లను చేసుకుంటున్నారు. ఆకర్షణకు మరింత అందాన్ని పెంచుతూ తమ కురులనుమార్చుకుంటున్నారు. మహిళలకు అందమైన జడలు, అల్లికల కోసం కూడా బ్యూటీపార్లర్లలో సేవలందిస్తున్నారు. గతంలో నల్లని జుట్టు ఉంటేనే గొప్పగా భావించేవారు. ఇప్పుడు నల్లనిజుట్టుకు బదులు రకరకాల రంగులను కూడా ఉపయోగిస్తున్నారు. ఖరీదైన దుస్తులు వేసుకున్నా కూడా అందుకు తగ్గ రీతిలో హెర్‌స్టైల్‌ను చూపించడానికి తాపత్రయపడుతున్నారు. అమ్మాయిలు లాంగ్ బాడ్జ్ కటింగ్‌కు ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా సిల్వర్, గోల్డ్ రంగులను కూడా వెం ట్రుకలకు వేసుకుంటున్నారు.అతివల హెర్ స్టైల్‌కు వంద రూపాయలనుంచి వెయ్యి రూపాయల వరకు కూడా ఖర్చు చేస్తున్నారు. హెర్‌కలరింగ్‌లో కూడా ఎన్నెన్నో ఫ్యాషన్లు పాటిస్తున్నారు. బ్లూ, రెడ్స్, పర్పుల్, ఎల్లో లాంటి కలర్స్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. ఇలా ఎన్నెన్నో రంగులు జుట్టుకు వేసుకుంటూ కనువిందు చేస్తున్నారు.







ఈ జాగ్రత్తలు పాటించాలి.


- ప్రతిరోజు చన్నీటి తలస్నానం చేస్తే జుట్టుకుదుల్లు గట్టిపడుతాయి.
- వేడి నీళ్లు ఎక్కువగా తలకు పోయడం వల్ల జుట్టు కుదుళ్లు వేడికి దెబ్బతిని జుట్టు ఊడిపోతుంది.
- శాంపూల కంటే కుంకుడుకాయ రసంతో తలంటుకోవడం మంచిది.
- రోజుకు వంద ఎంట్రుకలు ఊడిపోయినా వంద వెంట్రుకలు మళ్లీ రావడం ఆరోగ్య లక్షణం.
- జుట్టు ఎక్కువగా పెరగాలంటే ఆకు కూరలను ఎక్కువగా తినడం మంచిది. మాంసం కృతుల ఆహారం జుట్టు పుట్టడానికి, పెరగడానికి మంచిది. మొలకెత్తిన విత్తనాలు ఉదయం తింటే బాగుంటుంది.
- తలస్నానం చేసిన తరువాత జుట్టు పూర్తిగా ఆరిన తరువాతే కొబ్బరి నూనె రాస్తే కుదుళ్ల పాడు చేయకుండా కాపాడుతుంది.

లైఫ్ స్టైల్













● జడలతో కొత్త అందాలు...

- పోకల లావణ్య, గృహిణి



గతంలో కంటే ఇప్పుడు జడలతో కొత్త స్టైళ్లలో రూపొందిస్తున్నారు. యువతులు కూడా దీన్ని ఇష్టపడుతున్నారు. హెయిర్ స్టైల్‌లలో జాగ్రత్తలు పాటించకుంటే కురులు పాడైపోయే ప్రమాదం ఉంది. జుట్టు ఎక్కువగా పెరగాలంటే ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి.మాంసం కృతుల ఆహారం జుట్టుపుట్టడానికి, పెరగడానికి మంచిది.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

సవరణలతో సహా

జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి

● సీహెచ్ సత్తయ్య, ఏఐజీడీఎస్‌యూ జిల్లా నాయకుడు

సిరిసిల్ల టౌన్ : ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి.గ్రామీణ తపాల ఉద్యోగులందరికీ ఎనిమిది గంటల పని, సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలి. టార్గెట్ల పేరుతో వేధించడం ఆపివేయాలి. పేమెంట్ బ్యాంక్, కోర్ బ్యాంకింగ్ సోల్యూషన్స్ మొదలైన టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని,ఆర్‌పిఎల్ఐ, గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పాటు భవిష్యత్‌లో ప్రవేశపెట్టే స్కీములన్నింటినీ పనిభారంలోకి తీసుకోవాలి. 2004 ముందు, తర్వాత నియమింపబడిన జీడీఎస్‌లకు పెన్షన్ ఇవ్వాలి. పదవీవిరమణ చేసిన 161/2 నెలల జీతం గ్రాడ్యూటీ చెల్లించాలి. పదోన్నతులు కల్పిస్తూ ఖాళీగా ఉన్న 25శాతం పోస్టుమెన్ ఉద్యోగాలనుసీనియారిటీ ద్వారా, 25శాతం మెరిట్ ద్వారా భర్తీ చేయాలి. మిగతా 50 శాతం ఎంటీఎఎస్‌లకు కేటాయించిన ఖాళీలు భర్తీ కాకుండా మిగిలిపోతే ఓపెన్ మార్కెట్ ద్వారా కాకుండా ఆ ఖాళీలను జీడీఎస్‌లచే భర్తీ చేయాలి. 25శాతం పీఏ పోస్టులు జీడీఎస్‌లు పీఏ పరీక్షలు రాయడానికి వయోపరిమితి 40 సంవత్సరాలకు పెంచాలి. జీడీఎస్‌లకు మూడు సార్లు బదిలీ సౌకర్యం కల్పించాలి.



ఉద్యోగి వాయిస్

గణేశ్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

● జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లాలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కమిషనర్‌తో కలిసి సమీక్ష మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గణేశ్ నిమజ్జనాన్ని ఐదు స్థలాలలో చేయుటకు నిర్ణయించామని మానకొండూర్ చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట ఎస్సారెస్పీ కెనాల్, ఈనాడు ఆఫీసు వద్ద గల ఎస్సారెస్పీ కెనాల్, హుజురాబాద్ ఎస్సారెస్పీ కెనాల్ నిమజ్జన స్థలాలుగా గుర్తించామని అని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించుటకు ప్రతి నిమజ్జన స్థలానికి ఒక జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు.

నిమజ్జనం రోజు నిమజ్జన స్థలాలలో ఎస్సారెస్పీ ఇంజనీర్లతో సంప్రదించి నీటితో నింపుటకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన స్థలాలలో ఒక్కొక్క చోట నాలుగు భారీ క్రేన్లను, హుజురాబాద్‌లో రెండు క్రేన్లు, మొత్తం 18 క్రేన్లను ఏర్పాటు చేయాలని ఎడీ మైన్స్‌ను ఆదేశించారు. వినాయకులను నిమజ్జనం చేయుటకు వీలుగా క్రేన్లకు అమర్చుటకు సంబంధించిన హుక్కలు, ప్లేట్లు సమకూర్చాలని నగర పాలక సంస్థ ఈఈని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన పాయింట్ల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్విమ్మర్స్‌ను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ డీడీని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం పూర్తి అయ్యే వరకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఎస్ఈ ట్రాన్స్‌కోను కలెక్టర్ ఆదేశించారు.

నిమజ్జన ఐదు స్థలాలలో బారికెడ్లను ఏర్పాటు చేయాలని రోడ్లు, భవనాల శాఖ ఈఈని జేసీ ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనంనకు రెండు రోజుల ముందు నుంచి మద్యం షాపులు మూసి వేయాలని, నగరంలో ఎలాంటి బెల్ట్ షాపులలో కూడా మద్యం సీసాలు లభించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సూపరిండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జనం రోజు నాలుగు, ఐదు అంబులెన్స్‌లను సిద్దంగా ఉంచాలని డీఎంఅండ్‌హెచ్ఓకు సూచించారు. పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం గణేశ్ నిమజ్జనం, బక్రీద్ పండుగ ఒకేసారి వస్తున్నందున పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఈసారి గణేశ్ నిమజ్జనం రాత్రి 2 గంటల వరకే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అందుకే మధ్యాహ్నం 12 గంటల నుంచి ఊరేగింపు ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో డీఆర్ఓ ఆయేషామస్రత్ ఖానం, ఆర్డీఓలు రాజగౌడ్, చెన్నయ్య, డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రాజేశం, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, నగర పాలక సంస్థ ఈఈ మోహన్‌కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి దేవేందర్, విశ్వ హిందూ పరిషత్ నవనీతరావు, క్వారీ అధ్యక్షుడు తిరుపతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దసరా నుంచి ఇంటింటికి మంచినీరు

● పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి ● ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ టౌన్ : తండాలు, మారుమూల గ్రామాలతోపాటు జిల్లాలోని అన్ని గ్రామాలు, నగరాల్లో వచ్చే దసరా నుంచి ఇంటింటికి 24 గంటల మంచి నీటిని అందిస్తామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. నగరంలోని మార్క్‌ఫెడ్ ఆవరణలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్‌తో కలిసి రూ. 109.26 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అర్బన్ మిషన్ భగీరథ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 40 వేలకోట్లతో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతుందని చెప్పారు. కరీంనగర్‌లో 109.26 కోట్ల రూపాయలతో ఈ పథకం కింద శాతవాహన యూనివర్శిటీ ఆవరణలో 3వేల కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను, ఫిల్టర్ బెడ్స్ ఆవరణలో 800 కిలో లీటర్ల సామర్థ్యంకలిగిన సంప్, పంప్‌హౌజ్‌లను నిర్మించడం జరుగుతుందని చెప్పారు. మీటర్ వ్యాసము కలిగిన డిఐ కె-9 పంపింగ్ మేన్ సంప్ నుండి మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు 7.70 కి.మీ. మేర పైపులైను నిర్మాణం, రాంనగర్ రిజర్వాయర్ పరిధిలో 1300 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన సర్వీసు రిజర్వాయర్, 2200 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన మరో రిజర్వాయర్‌ను హౌజింగ్‌బోర్డు రిజర్వాయర్ పరిధిలో నిర్మిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, వై.సునీల్‌రావు, బండారి వేణు, పెద్దపల్లి రవీందర్, నాయకులు కట్ల సతీష్, చల్ల హరిశంకర్, కొండపల్లి సతీష్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, జక్కనపల్లి కుమార్, పెండ్యాల మహేశ్, ప్రజారోగ్య శాఖ ఈఈ భద్రయ్య, డీఈఈ సుధాకర్, ఎల్‌అండ్ టీ సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులపై తేనెటీగల దాడి



తేనే టీగలు కాటు వేసిన విద్యార్థులు

గంగాధర: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులపై శుక్రవారం తేనెటీగలు దాడి చేశాయి. పాఠశాల ఆవరణలో ఉన్న తేనె తుట్టెపై అకతాయి విద్యార్థి ఒకరు రాయి విసిరాడు. దీంతో తేనెటీగలు ఒక్కసారిగా గుంపుగా లేచాకి. అదే సమయంలో తరగతి గదుల నుంచి బయటకు వచ్చిన విద్యార్థులపై తేనె టీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. దీంతో కొందరు విద్యార్థులు పరుగు పెట్టారు. విద్యార్థులను రక్షించే ప్రయత్నం చేసిన ఉపాధ్యాయులను కూడా తేనె టీగలు దాడి చేసి గాయపర్చాయి. ఈ ఘటనలో 17మంది విద్యార్థులు, ఐదుగురు ఉపాధ్యాయులు అస్వస్థతకు గురయ్యారు. వీరిని అక్కడి సివిల్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

జమ్మికుంటను 'రూర్బన్'కు ఎంపిక చేయాలి

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'రూర్బన్' పథకంలో జమ్మికుంట మండలాన్ని చేర్చాలని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ వినోద్‌కుమార్‌లు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరడంతో సీఎం సానుకూలంగా స్పందించి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఎంపీ కార్యాలయవర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఎంపీ వినోద్ కుమార్ సంబంధిత గ్రామీణాభివృది శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌ను సంప్రదించి త్వరలోనే ఉత్తర్వులను జారీ చేయాలని కోరుతారని పేర్కొన్నారు. ఈ రూర్బన్ పథకం ద్వారా మండలం సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుంది. ఈ పథకానికి ఎంపికైన వెంటనే అభివృద్ధి పనులకు 30 కోట్ల రూపాయల నిధులు మంజూరీ కానున్నాయి. 100 కోట్లతో ప్రతీ గ్రామానికి లింకు రోడ్ల నిర్మాణం, రవాణా సౌకర్యం మెరుగుపరిచేలా ప్రతీ గ్రామానికి ఆర్టీసీ బస్సుల ఏర్పాటు వంటి పనులు చేపడుతారని ఎంపీ కార్యాలయ వర్గం తెలిపింది.

నేడు శ్రీభాష్యం అభినందన సభ

కరీంనగర్ కల్చరల్: మహాకవి శ్రీభాష్యం విజయసారథి సాహితీ పురస్కారం అందుకున్న సందర్భంగా సాహితీ సంస్థల అధ్వర్యంలో శనివారం సాయంత్రం 4 గంటలకు బైపాస్‌రోడ్‌లోని వికన్వెన్షన్ హాల్‌లో అభినందన సభ నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్తలు గాజుల రవీందర్, మాడిశెట్టి గోపాల్, కెఎస్ అనంతాచార్య, రాజారాంమోహన్‌లు తెలిపారు. ఎంపీ వినోద్‌కుమార్, సాహిత్య అకాడమి చైర్మన్ నందిని సిధారెడ్డి, సీఎం కార్యాలయ ఓఎస్‌డి దేశపతి శ్రీనివాస్, అతిథులుగా హాజరౌతారని పేర్కొన్నారు.

ఫారెస్ట్ ఆఫీసర్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్‌టౌన్: కరీంనగర్‌లోని రాష్ట్ర బీసీ ఎంప్లాయి బులిటీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్, సెక్షన్, బీట్ ఆఫీసర్ పరిక్షకు ఉచిత శిక్షణకు అర్హులైన ఉమ్మడి జిల్లాలోని బీసీ నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ట్రైనిం గ్ సెంటర్ డైరెక్టర్ జి సరోజ తెలి పారు. 21 నుంచి 31వ తేదీలోపు http://tsbcstudycircles.cgg.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసు కోవాలని తెలిపారు. ఉచిత శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు మధ్యాహ్నం భోజనం, టీ ఇవ్వబడునని పేర్కొన్నారు. 0878- 2268686 నెంబర్‌కి సంప్రదించాలని తెలిపారు.

ఎస్‌బీహెచ్ చెక్‌ల గడువు తేది 30

టవర్‌సర్కిల్: ఎస్‌బీహెచ్ బ్యాంక్ శాఖలు ఎస్‌బీఐలో విలీనం అయినందున ఎస్‌బీహెచ్ ఖాతాదారుల వద్ద ఉన్న చెక్‌లకు 30వ తేదీ లోపు గడువు నిర్ణయించామని ఖాతాదారులు చెక్కులను ఎస్‌బీఐ శాఖలో చెల్లించి ఎస్‌బీఐ చెక్కులను పొందాలని అధికారులు తెలిపారు.

విద్యార్థుల సన్మాన కార్యక్రమం రేపటికి వాయిదా : డీఈవో

కరీంనగర్ టౌన్: గత విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో ఎస్సెస్సీ చదివి 9.8, 10 జీపీఏ సాధించిన విద్యార్థులను శనివారం నిర్వహించ తలపెట్టిన సన్మాన కార్యక్రమాన్ని అనివార్య కారణాలతో ఆదివారానికి వాయిదా వేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.రాజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మంత్రి ఈటల రాజేందర్, కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ సన్మానిస్తారని, 10జీపీఏ, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.

సీఎం నిధులను మున్సిపల్‌కు కేటాయించాలి

- నిధుల మళ్లింపుపై మంత్రి కేటీఆర్‌కు బహిరంగ లేఖ
- ఎమ్మెల్సీ టి.సంతోష్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్

కరీంనగర్ టౌన్: సీఎం కేసీఆర్ కరీంనగర్ అభివృద్ధి కోసం విడుదల చేసిన 100 కోట్ల రూపాయలలో నగరపాలక సంస్థ 20 కోట్ల రూపాయల పనులకు సంబంధించిన టెండర్లను నిర్వహించిన తర్వాత మంత్రి కేటీఆర్ కార్పొరేషన్‌కు కాకుండా ఇతరశాఖలకు ఆ నిధులను మళ్లిస్తూ జీవోను విడుదల చేయడం కార్పొరేషన్‌ను నిర్లక్ష్యం చేయడమేనని సీనియర్ కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ టి.సంతోష్‌కుమార్ అన్నారు. వెంటనే నిధుల మళ్లింపు జీవోను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మాజీ మేయర్ డి.శంకర్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఆకుల ప్రకాశ్, సర్పంచుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉప్పుల అంజనీప్రసాద్, టీపీసీసీ మహిళా కార్యదర్శి గందె మాధవిమహేశ్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్పొరేషన్‌కు మంజూరు చేసిన నిధులను ఆర్అండ్‌బీ, పబ్లిక్ హెల్త్‌కు మళ్లించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నగరంలో ఆర్అండ్‌బీశాఖ చేపడుతున్న రోడ్ల విస్తరణ, అభివృద్ధి, డివైడర్ల నిర్మాణాల్లో నాణ్యతపై పర్యవేక్షణ లేకుండా పోయిందని, డక్ట్‌ల నిర్మాణం చేసి కోట్లాది రూపాయలను నాశనం చేశారని ఆరోపించారు. ఇలాంటి శాఖలకు నిధులు మళ్లించడం ఎంత వరకు సమంజసమని సంతోష్‌కుమార్ ప్రశ్నించారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గి నిధులను ఇతరశాఖలకు మళ్లించారన్నారు. మున్సిపల్ అభివృద్ధి పనులపై అవగాహన లేని ప్రజారోగ్యశాఖ, ఆర్అండ్‌బీలకు పనులను అప్పగిస్తే నిధుల దుర్వినియోగం అయ్యే అవకాశముంటుందని కేటీఆర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఖమ్మం నగరాభివృద్ధి పనులను అక్కడి కార్పొరేషన్‌కు అప్పగించి, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, రామగుండం కార్పొరేషన్ పనులను మాత్రం ఆర్అండ్‌బీ, పబ్లిక్‌హెల్త్‌కు అప్పజెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు సిహెచ్.అజిత్‌రావు, జక్కని ఉమాపతి, నాయకులు వాల రమణారావు, చాడగొండ బుచ్చిరెడ్డి, వైద్యుల అంజన్‌కుమార్, గందె మహేశ్, సరిళ్ల ప్రసాద్, మాచర్ల ప్రసాద్‌గౌడ్, జువ్వాడి నిఖిల్ చక్రవర్తి, దిండిగాల మధు, మాదాసు శ్రీనివాస్, నిహాల్ అహ్మద్, చింతల కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జనసేన జిల్లా అధ్యక్షుడిగా రాజు



సుభాష్‌నగర్: తెలంగాణ విశ్వకర్మ జనసేన జిల్లా అధ్యక్షుడిగా తిప్పారపు రాజును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు ఆంజనేయులు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన వారందరికి రాజు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్

సుభాష్‌నగర్: కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి సానాది వెంకటేశ్‌ను నియమిస్తూ నగర అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన వారిక వెంకటేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

గొర్రెలు, మేకల వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడిగా మల్లయ్య

సుభాష్‌నగర్: తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం కరీనగర్ మండల అధ్యక్షుడిగా బండి మల్లయ్యను నియమిస్తూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడారి అయిలయ్య, కటికరెడ్డి బుచ్చన్న ఉత్తర్వులు జారీ చేశారు. వృత్తిదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.

రెగ్జిన్ దుకాణదారుల మెంబర్‌షిప్ పత్రాలు అందజేత

కరీంనగర్ టౌన్: కరీంనగర్ రెగ్జిన్ వర్క్స్ షాప్ ఓనర్స్ అసోసియేషన్‌లో రెగ్జిన్ వ్యాపారులంతా సభ్యత్వాన్ని తీసుకొని సంఘ బలోపేతానికి సహకరించాలని అసోసియేషన్ అధ్యక్షుడు ఖాజా అమీనుద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇమామ్ కోరారు. శుక్రవారం నగరంలోని రెగ్జిన్ దుకాణాలను బంద్ చేసి ఏర్పాటు చేసుకున్న సమావేశంలో సభ్యులకు మెంబర్‌షిప్ పత్రాలను అందజేశారు. సమావేశంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు షేక్ జకార్ సిద్ధిఖీ, సయ్యద్ అబ్రుద్దీన్ ఖాధీ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఏకాదశి భజన


కీర్తనలు ఆలపిస్తున్న మార్వాడీ మహిళలు

కరీంనగర్ కల్చరల్: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని టీఆర్ఎస్ నాయకుడు పురుషోత్తంసోనీ నివాసంలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఏకాదశి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మార్వాడీ మహిళలు రాంకన్య, దేవీ సోని, మీనాక్షీ సోని, సరోజ ముందడా, ఉర్మీల ముందడా, సంతోష్, బజాజ్‌తోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నగర సమస్యలపై సమరశంఖం పూరించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

టవర్‌సర్కిల్: నగరంలో నెలకొన్న సమస్యలపై సీపీఐ కార్యకర్తలు సమరశంఖం పూరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె రాంగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ నగర కౌన్సిల్ విస్తృత స్థాయి సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎన్నో వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన టీఆర్ఎస్ హామీలను నెరవేర్చడం లేదన్నారు. కరీంనగర్ నగరం పేరుకే స్మార్ట్ సిటీ అని నగరంలోని రోడ్ల వ్యవస్థ దుర్భరంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై నగరంలోని ప్రజలను ఐక్యపరిచి ఉద్యమాలు చేయాలన్నారు. కె సంతోష్‌చారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పైడిపెల్లి రాజు, నగర కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పులి రాకేశ్, నూనావత్ శ్రీనివాస్, రోహిత్, ఎస్ మస్తాన్ వల్లీ, రాజు, సందీప్, గోపి, ధర్మేందర్, కె రమణాచారి, ఎం హరీష్, విక్రమ్, శ్రీను, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

'నిన్నటి నేపథ్యం - రేపటి సంకల్పం బుక్స్ ఎంతో ఉపయోగం'

- ముఖ్య ప్రణాళికా అధికారి సుబ్బారావు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు 'నిన్నటి నేపథ్యం - రేపటి సంకల్పం' బుక్స్ ఎంతగానో దోహద పడుతాయని ముఖ్య ప్రణాళికాధికారి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక ముఖ చిత్రం 2017 బంగారు తెలంగాణ దిశగా నిన్నటి నేపథ్యం - రేపటి సంకల్పం బుక్స్‌ను ప్రణాళికా శాఖ ద్వారా ప్రచురించిందని ఆయన తెలిపారు. ఈ పుస్తకాన్ని ఇటీవల ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ ఎస్ నిరంజన్‌రెడ్డి రిలీజ్ చేశారని, ఇందులో రాష్ట్రానికి సంబంధించి సెక్టర్ వైజ్‌గా ఆర్థిక విశ్లేషణలు గలవని తెలిపారు. ఈ పుస్తకం ధర రూ. 150లుగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పుస్తకం విద్యార్థులకు, రీసెర్చ్ స్కాలర్స్‌కు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పోటీ పరీక్షలకు దోహదపడుతుందని తెలిపారు. ఈ పుస్తకాలను కొనాలనుకునే వారు ముఖ్య ప్రణాళికా అధికారి కార్యాలయం, కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఐఎంఎల్ హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సుభాష్‌నగర్: తెలంగాణ రాష్ట్రంలోని ఐఎంఎల్ డిపోల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సానాది శ్రీనివాస్, గండు తిరుపతి కోరారు. ఈ మేరకు శుక్రవారం జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. బేవరేజెస్ కార్పొరేషన్ ఐఎంఎఫ్ఎల్ డిపోల్లో 1300 మంది కార్మికులు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. రోజుకు 13 నుంచి 14 గంటలపాటు శ్రమిస్తూ పండగ దినాల్లో సైతం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. వారి సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 22న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. సివిల్ సప్లై కార్పొరేషన్ మాదిరిగా బేవరేజెస్ కార్పొరేషన్ హమాలీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సిద్దార్థలో క్విజ్ పోటీలు

కరీంనగర్ కల్చరల్: సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ దాసరి నరసింహరెడ్డి జయంతి సందర్భంగా విద్యార్థులకు ఆయన స్మారకార్థం క్విజోన్ పేరుతో క్విజ్ కాంపిటిషన్‌ను శుక్రవారం నిర్వహించారు. సిద్దార్థ క్యాంపస్‌ల నుంచి రెండు టీమ్‌ల చొప్పున ఎంపిక చేసి క్విజ్ పోటీని ఏర్పాటు చేయగా ఈపోటీని పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇంటర్నల్‌గా ఆయన జయంతి రోజున జిల్లా స్థాయిలో నవంబర్ నెలలో విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నగదు పారితోషికాన్ని పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దాసరి జగత్‌పాల్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి,ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

ఐస్ స్కేటింగ్ పోటీల్లో పారమిత విద్యార్థికి కాంస్యం


విద్యార్థిని అభినందిస్తున్న చైర్మన్ ప్రసాదరావు

సుభాష్‌నగర్: ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 15 వరకు న్యూఢిల్లీలో జాతీయ స్థాయి ఐస్ స్కేటింగ్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన వై హర్షిత్‌కుమార్ పాల్గొని కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ ప్రసాదరావు, సీజీఎం వినోద్‌రావు, డైరెక్టర్లు అనూకర్ రావు, రష్మిత, ప్రిన్సిపాల్స్ కె హన్మంతరావు, ప్రశాంత్, ఉపాధ్యాయులు అభినందించారు.

భద్రారావుకు సురవరం సాహితీ అవార్డు ప్రదానం


భద్రారావుకు పురస్కారం అందజేస్తున్న మలయశ్రీ

కరీంనగర్ కల్చరల్: నవ్యసాహిత్య పరిషత్ ఆరేండ్లుగా ప్రదానం చేస్తున్న సురవరం సాహితీ రాష్ట్రస్థాయి అవార్డును 2017 సంవత్సరానికి గాను విశ్రాంత ఉపాధ్యాయుడు, రచయిత, గాయకుడు వాల భద్రారావు శుక్రవారం రేకుర్తి ఆర్య వైశ్యభవన్‌లో ప్రదానం చేశారు. జ్ఞాపిక, నగదుతో పాటు శాలువాతో పురస్కారప్రదాత డాక్టర్ మలయశ్రీ సత్కరించారు. ఈ సందర్భంగా వాల సాహితీ, సంగీత సేవలనుకొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ టీవీ సాల్మన్‌రాజు, సజ్జన కమలాకర్‌రావు, సాహితీమిత్రులు, పాల్గొన్నారు.

నేడు ఎస్ఆర్ఆర్‌లో పూర్వ విద్యార్థుల సమావేశం

కరీంనగర్ కల్చరల్: స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో శనివారం మధ్యాహ్నం 2.30గంటలకు రూమ్ నెంబర్ 48లో పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ ఒకప్రకటనలో తెలిపారు.

నేడు రామేశ్వరాలయంలో శని హోమాలు

కరీంనగర్ కల్చరల్: శ్రావణమాసంలో చివరి శనివారం సందర్భంగా నగరంలోని కమాన్ రోడ్‌లో గల శ్రీరామేశ్వరాలయంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి సామూహిక శని హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర శర్మ, చల్లా మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వృషభ, మిథున, కన్య, వృశ్చిక, ధనస్సు, మకర రాశి జాతకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. హోమాల్లో పాల్గొనేవారు ఆలయంలో సంప్రదించాలని కోరారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

హుజూరాబాద్	94404 88640	జమ్మికుంట రూరల్	96768 63889
హుజూరాబాద్ టౌన్	99124 51900	ఇల్లందకుంట	98499 59080
హుజూరాబాద్ రూరల్	85006 02560	శంకరపట్నం	98665 69102
సైదాపూర్	98663 87053	వీణవంక	99487 92768
జమ్మికుంట	99854 78689		

పెట్రోల్ నాణ్యత ప్రమాణాలపై..
విద్యార్థులకు అవగాహన సదస్సు

హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణంలోని ప్రతిభ డిగ్రీ కళాశాలలో పెట్రోల్ నాణ్యత ప్రమాణాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌పీసీఎల్ కంపెనీ అధికారి పి శశిధర్ మాట్లాడుతూ చాలా మంది వినియోగదారులకు పెట్రోల్, డీజిల్ సాంద్రతలపై అవగాహన లేకపోవడం వల్ల నష్టపోతున్నారన్నారు. వాహనదారుడు పెట్రోల్ బంక్‌కు వెళ్లగానే మొదట రిడింగ్ చూసుకోవాలన్నారు. పెట్రోల్ బంక్‌లో చాలా మంది సెల్‌ఫోన్ మాట్లాడుతూ ఉంటారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. పెట్రోల్ బంక్‌కు వెళ్లినప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పెట్రోల్, డీజిల్ సాంద్రతపై విద్యార్థులకు తెలియజేశారు. పెట్రోల్ సాంద్రతను ఫిల్టర్ పేపర్‌తో పరీక్ష చేయవచ్చన్నారు. కార్యక్రమంలో హెచ్‌పీ బంక్ డీలర్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


పెట్రోల్, డీజిల్ సాంద్రతపై విద్యార్థులకు వివరిస్తున్న అధికారి

డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీస్‌లో ఉద్యోగావకాశాలు

● కరీంనగర్‌లోని స్వశక్తి కళాశాలలో నేడు ఇంటర్వ్యూలు

సైదాపూర్: మండల నిరుద్యోగులకు డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీ.లిలో ఉద్యోగవకాలు కల్పిస్తున్నట్లు ఏపీఎం కుమారస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీ.లిలో పని చేసేందుకు 70 ఉద్యోగాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. శనివారం కరీంనగర్‌లోని స్వశక్తి కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2017 సంవత్సరంలో ఇంటర్మీడియేట్ బైపీసీ, ఎంపీసీలో 60శాతం మార్కులతో పాసైన విద్యార్థులు వీటికి అర్హులవుతారన్నారు. ఇంటర్వ్యూకు వెళ్లే వారు 18-20 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ బయోడేటా, ఆధార్‌కార్డు, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్‌లు తీసుకొని శనివారం కరీంనగర్‌లోని స్వశక్తి కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

సర్టిఫికెట్ల జారీలో జాప్యం

ఏఐఎస్‌బీ జిల్లా అధికార ప్రతినిధి మహేష్‌గౌడ్

సైదాపూర్: విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో జాప్యం చేస్తున్న సిబ్బందిపై తహసీల్దార్ సురేఖ వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌బీ జిల్లా అధికార ప్రతినిధి అనగోని మహేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొందరు అధికారులు సర్టిఫికెట్లు జారీ చేయడం లేదన్నారు. విద్యార్థులను తిప్పుకుంటున్నారని అడిగితే దురుసుగా సమాధానం చెబుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా తహసీల్దార్ చొరవ తీసుకొని విద్యార్థుల సర్టిఫికెట్లు వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

హుజూరాబాద్ టౌన్: రజక కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీమడలేశ్వరయ్యస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం పట్టణంలోని రంగనాయకులగుట్ట వద్ద రజక సహకార సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ 20సంవత్సరాల క్రితం గుట్ట కింద దేవాలయం బ్లాస్టింగ్‌తో కూలిపోయిందన్నారు. దీంతో నూతన దేవాలయాన్ని నిర్మించేందుకు సిద్ధమయ్యామన్నారు.

రజకుల ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలి

హుజూరాబాద్ టౌన్: రజకులు ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మి అన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో ఆమె చేపట్టిన మహాప్రస్థానం పాదయాత్ర శుక్రవారం హుజూరాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రజకులు అన్ని రంగాలలో వెనుకబడిపోయారన్నారు. తరతరాలుగా అణగారిన కులంగా చేరిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. రజకులకు బడ్జెట్‌లో రూ. 250కోట్లు కేటాయించామని చెప్పిన కేసీఆర్ ఇప్పటి వరకు ఎన్ని కుటుంబాలకు న్యాయం చేశారో చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండపాక శ్రీనివాస్, కొలిపాక సారయ్య, గోపు మురళీ, పోచయ్య, సారమ్మ, రమ, లత, కొలిపాక సాయమ్మ, చంద్రశేఖర్, చిన్నశ్రీనివాస్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం వైశ్యులకు ప్రాధాన్యత ఇస్తుంది

పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్

జమ్మికుంట: టీఆర్ఎస్ ప్రభుత్వం వైశ్యులకు ప్రాధాన్యతను ఇస్తుందని తెలంగాణ పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గీతా మందిర్‌లో నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించి మొదటి సారి జమ్మికుంటకు వచ్చిన సందర్భంగా ఆర్యవైశ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైశ్యులకు కీలకమైన మూడు కార్పొరేషన్ల చైర్మన్లు ఇచ్చినట్లు తెలిపారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. అర్హులైన వైశ్యులందరికి డబుల్ బెడ్‌రూంతో పాటు ప్రభుత్వ పథకాలు అన్ని అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మ్మికుంట పట్టణంలో ఆర్య వైశ్య భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని మంత్రి ఈటల రాజేందర్‌ను కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బచ్చు భాస్కర్, నాయకులు లంకెలపల్లి శంకరయ్య, బచ్చు శివకుమార్, చందా రాజు, లెంకలపల్లి శరత్‌కుమార్, ముక్క వెంకటేశ్వర్లు, ముక్క రాజేశ్వరయ్య, గుండా తిరుపతయ్య, అయిత యుగేందర్, రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

పిరమెంట్ ట్రాప్స్ ఏర్పాటు

వీణవంక: మండల కేంద్రంలోని రాజిరెడ్డి అనే రైతు పత్తి పంటలో వ్యవసాయా శాఖ ఆధ్వర్యంలో పిరమెంట్ ట్రాప్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఈవో శివరాం మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో గులాబీ పురుగు ఆశించి పంటకు నష్టం కలిగిస్తుంది. ట్రాప్స్ ఏర్పాటు చేయటం ద్వారా పురుగు వృద్ధి ఎప్పటికప్పుడు పరిశీలించి తగు జాగ్రత్తలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈవో శివరాం, రాజిరెడ్డి, రఘు, వీరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణలో కరీంనగర్ నంబర్ వన్‌గా నిలవాలి

రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

జమ్మికుంట రూరల్: రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా నంబర్ వన్‌గా నిలువాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన రూరల్ పోలీస్‌స్టేషన్ కార్యాలయంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మట్లాడుతూ గతంలో పోలీస్‌స్టేషన్లకు వెళ్లాలంటనే కొడుతరో, తిడుతరో అనే అపవాద ప్రజల్లో ఉండదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పోలీస్ శాఖ అభివృద్ధికి పెద్ద పీఠ వేసిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సీపీ వీబీ కమలాసన్‌రెడ్డి గల్లి గల్లిలో సీసీ చల్లూరు అత్యాచార ఘటనలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పక్క సాక్ష్యధారాలతో దోషులకు జీవిత ఖైదు పడేలా చేశామన్నారు. కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు కాకుండానే, ప్రజల సహకారంతో పోలీస్‌స్టేషన్ ఆధునీకరణ పనులు, 61సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణ పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖను పటిష్టం చేసేందుకు కృషి చేస్తుందన్నా రు. తెలంగాణలోని మరి కొన్ని చోట్ల పోలీస్ స్టేషన్లు సాఫ్ట్‌వేర్ కంపెనీల భవనాల్లా ఉన్నాయని తెలిపారు.


రూరల్ పోలీస్‌స్టేషన్ ప్రారంభిస్తున్న మంత్రి ఈటల

● **షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన మంత్రి**

మండలంలోని బిజిగిరిషరీఫ్ దర్గాలో రూ.25లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ రవీందర్‌సింగ్, నగరపంచాయతీ చైర్మన్ పోడేటి రామస్వామి, జడ్పీటీసీ అరుకాల వీరేశలింగం, ఎంపీపీ గంగారపు లత పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

జమ్మికుంట: పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. పట్టణంలో నూతనంగా ఆ ధునీకరించిన మోడల్ పోలీస్ స్టేషన్, సీసీ కెమెరాలను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. నూతనంగా ఆధునీకరించిన పట్టణ పోలీస్‌స్టేషన్ శిలాఫలకం మీద నగర పంచాయతీ చైర్మన్ పోడేటి రామస్వామి పేరు లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

'కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న మిల్లు యాజమానులు'

హుజూరాబాద్: కార్మికుల కష్టాన్ని సీడ్, రైస్‌మిల్లుల యాజమానులు దోచుకుంటున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ మోరె గణేష్, జాయింట్ సెక్రెటరీ మైఖేల్ తెలిపారు. శుక్రవారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో లేబర్ అధికారికి వినతి పత్రం అందజేశారు. రైస్ మిల్లు వ్యాపారులు స్థానిక కార్మికులకు అవకాశం ఇవ్వకుండా బీహార్ రాష్ట్రానికి చెందిన కార్మికులను తీసుకువచ్చి పొట్ట కొడుతున్నారని పేర్కొన్నారు. బీహార్ కార్మికులకు తక్కువ ధర చెల్లిస్తూ పని చేయించు కుంటున్నారన్నారు. కార్మికులకు కావాల్సిన జీత భత్యాలు, పీఎఫ్, ఇఎస్ఐ మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించని యెడల సెప్టెంబర్ రెండో వారంలో నిరాహార దీక్షలు చేపడతామన్నారు. కార్యక్రమంలో రమేష్, రఫీ ఉన్నారు.

ఘనంగా సర్వాయిపాపన్న జయంతి

హుజూరాబాద్ టౌన్: సర్దార్ సర్వాయిపాపన్న జయంతిని హుజూరాబాద్‌లో సర్వాయిపాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి రమేష్‌గౌడ్, నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్‌లు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సైదాపూర్ రోడ్‌లో వారు సర్వాయిపాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ తాళ్లపల్లి రజిత-శ్రీనివాస్, నాయకులు ముక్కెర రాజు, పంజాల రాంశంకర్‌గౌడ్, చింత శ్రీనివాస్, కోయ్యడ కమలాకర్‌గౌడ్, భీమగోని సురేష్, బండ శ్రీనివాస్, అపరాధ ముత్యంరాజు, రమేష్, శ్రీధర్, బుర్ర కుమార్, సారయ్య, ఖాలీద్‌హుస్సేన్ పాల్గొన్నారు.

● **జమ్మికుంటలో...**

జమ్మికుంట: స్థానిక మోత్కులగూడెం చౌరస్తాలో జయంతిని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఇల్లందకు మండల కేంద్రం నుంచి జమ్మికుంట పట్టణం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జక్కె వీరస్వామి, మాడగోని బుచ్చయ్య, రావుల లక్ష్మణ్, మొగిలి, రాజమల్లు, నర్సయ్య, రమేష్, రంజిత్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

● **జమ్మికుంట రూరల్‌లో...**

జమ్మికుంట రూరల్: తెలంగాణ యువజన గోపా కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను స్థానిక గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులుమార్క రజనికాంత్, తోడెల్లి మధుకర్, మార్క పవన్‌కళ్యాణ్, పాకాల రాజు, పకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.


హుజూరాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు.. సైదాపూర్‌లో సర్వాయిపాపన్న విగ్రహం నివాళులర్పిస్తున్న నాయకులు

● **వీణవంకలో...**

వీణవంక: మండలంలోని పోతిరేడ్డిపల్లె గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గౌడ కులానికి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు తిరుపతి, అనిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్‌లో :

మండలంలోని సర్వాయిపేట కొమ్ము గుట్ట వద్ద ఉన్న సర్వాయి పాపన్న విగ్రహం వద్ద సర్దా ర్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొడూరి పర్శరాములు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న గౌడ్, స్థానిక జడ్పీటీసీ బిల్ల వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీరగోని పెంటయ్యగౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు స్వామి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమారపు రాజయ్య, ఎంపీటీసీ ఠాకూర్ జగురాణి బాయి-అమృత్‌సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలు ప్రవీణ్, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం హుస్నాబాద్ నియోజక వర్గ అధ్యక్షుడు రవిందర్‌గౌడ్, మండలాధ్యక్షుడు నవీన్‌గౌడ్, టీఆర్ఎస్ సైదాపూర్, సర్వాయిపేట గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మగోని రాజు, సర్ధార్, సర్వాయి పాపన్న పుస్తక రచయిత మండల జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం

సుభాష్‌నగర్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2017-18 విద్యాసంవత్స రానికిగాను డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి శ్రీలక్ష్మి, కో-ఆర్డినేటర్ గుండా శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత పరీక్ష పాసైన విద్యార్థులు, ఇంటర్మీడియట్, డిప్లొమా, ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులు ఈ నెల 24వ తేదీ లోగా టీఎస్ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించి రశీదు పొందాలని పేర్కొన్నారు. వివరాలకు 7382929155లో సంప్రదించాలని సూచించారు.

రూ.100 కోట్ల మళ్లింపుపై కార్పొరేటర్ల అసంతృప్తి

- పార్టీలకతీతంగా ఏకమైన కార్పొరేటర్లు
- నిధులు కార్పొరేషన్‌కు ఇవ్వాల్సిందేనని డిమాండ్
- సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు కార్యాచరణ

కరీంనగర్ టౌన్: కరీంనగర్ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రకటించిన 100 కోట్ల రూపాయలను నగరపాలక సంస్థకు ఇవ్వకుండా ఆర్‌అండ్‌బీ, ప్రజారోగ్యశాఖల ద్వారా పనులు చేయించాలంటూ నిధులు మళ్లిస్తూ జీవో విడుదల చేయడంపై కార్పొరేటర్లు అసంతృప్తితో రగిలిపోతున్నారు. పార్టీలు, జెండాలు, ఎజెండాలను పక్కనబెట్టి 50 మంది కార్పొరేటర్లలో 35 మంది కార్పొరేటర్లు శుక్రవారం రాత్రి నగరపాలకసంస్థ సమావేశ మందిరంలో అత్యవసరంగా సమావేశమయ్యారు. నిధుల మళ్లించడం పాలకవర్గ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని, ఇద్దరు కీలక నేతల మధ్యనెలకొన్న విబేధాల కారణంగానే నిధులు మళ్లించారని అన్నారు. నిధులను కార్పొరేషన్‌కు తెప్పించుకోవాలని, సాధ్యపడని పక్షంలో కనీసం వచ్చే 100 కోట్లను కార్పొరేషన్‌కు ఇచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయం తీసుకున్నారు. ఒకటి రెండురోజుల్లో తిరిగి సమావేశమై ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసుకొని మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులను కలువాలని, అవసరమైతే సీఎం కేసీఆర్‌నుకూడా కలిసి 100 కోట్లను సాధించుకోవాలని తీర్మానించినట్లు తెలిసింది. ఆర్‌అండ్‌బీ, పబ్లిక్ హెల్త్‌శాఖలకు ఎలా నిధులు మళ్లిస్తారని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్పొరేటర్లు ప్రభుత్వ తీరును తీవ్రంగా నిరసించినట్లు తెలిసింది. ఆర్‌అండ్‌బీ, పబ్లిక్ హెల్త్ అధికారులు నగరంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో తమను భాగస్వాములను చేయడం లేదని, కనీసం పనుల సమాచారం కూడా ఇవ్వకుండా అగౌరవ పరుస్తున్నారని కార్పొరేటర్లు వాపోయినట్లు సమాచారం. వీటన్నిటినీ రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఆయన స్పందించకుంటే సీఎం కేసీఆర్‌ను కూడా కలువాలని సమావేశంలో తీర్మానించినట్లు సమాచారం. నిన్నమొన్నటి వరకు నగరపాలక సంస్థ అధికారుల తీరుపై దుమ్మెత్తిపోసిన కార్పొరేటర్లు జెండాలు, ఎజెండాలు పక్కన బెట్టి 100కోట్ల రూపాయల గురించి ఏకమై ఆత్మగౌరవ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. వీరి ఐక్యత అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య సఖ్యతను పెంచి నగర అభివృద్ధికి దోహదం చేస్తాయో లేక ప్రభుత్వంపై ధిక్కార స్వరంతో అధికార పార్టీ కార్పొరేటర్లపై ఎలాంటి ప్రభావం పడుతుందో వేచి చూడాలనే చర్చ జరుగుతోంది. సమావేశంలో టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు, కార్పొరేటర్ల భర్తలు, కొడుకులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు

అధికార నేతల కమీషన్ల కోసమే
కార్పొరేషన్ నిధుల మళ్లింపు

- ఆర్‌అండ్‌బీ, పబ్లిక్‌హెల్త్ ఉద్యోగుల సంఖ్యపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్

కరీంనగర్ టౌన్: టీఆర్ఎస్ పార్టీ నేతలకు కమీషన్లను కట్టబెట్టేందుకే బల్దియా నిధులను ఇతర శాఖలకు మళ్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి, సీనియర్ కార్పొరేటర్ బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. కరీంనగర్‌ను సుందరనగరంగా తీర్చిదిద్దేందుకు ఏటా 100 కోట్ల రూపాయలను మంజూరు చేస్తామని సీఎంకేసీఆర్ ప్రకటించగా, ఆ నిధులను నగరపాలక సంస్థకు కేటాయించకుండా ఆర్‌అండ్‌బీ, ప్రజారోగ్యశాఖలకు మళ్లించడం స్థానిక సంస్థలను అవమానపరచడమేనని ఖండించారు. కార్పొరేషన్‌లో అధికారపార్టీ మేయర్, కమిషనర్, ఎస్ఈ, ఇద్దరు ఈఈలు, ఆరుగురు డీఈఈలు, పది మంది ఏఈఈలు, వర్క్ఇన్‌స్పెక్టర్లతో వ్యవస్థ ఉండగా, వీటిపై నమ్మకం లేక నిధులు ఇతర శాఖలకు మళ్లించారా లేక ఆ పార్టీ నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలే కారణమా ప్రభుత్వం స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఆర్‌అండ్‌బీ, పబ్లిక్‌హెల్త్ డిపార్టుమెంట్లలో ఉన్న ఉద్యోగుల సంఖ్య ఎంతో తెలుపుతూ శ్వేత పత్రం విడుదల చేయాలని సంజయ్ డిమాండ్ చేశారు. మూడేళ్లుగా ఆర్‌అండ్‌బీ అధికారులు చేపడుతున్న రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనుల నాణ్యత ఎలా ఉందో అందరికీ తెలుసునని, అయినా ఆయా శాఖలకు నిధులు మళ్లించడంలో ప్రభుత్వం ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. అధికారపార్టీకి చెందిన కాంట్రాక్టర్లకు పనులను అప్పగిస్తారని ఆరోపించారు. పర్యవేక్షణ లేకుండా బిల్లులు ఇప్పించి కమీషన్లు దండుకునేందుకే బల్దియా నిధులను మళ్లించి పాలకవర్గాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ నిధుల మళ్లింపుపై పునరాలోచన చేసి మున్సిపల్‌కు తిరిగి నిధులు ఇవ్వాలని, నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని సంజయ్ డిమాండ్ చేశారు.

పాపన్న కాంస్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి


ఎల్లమ్మ దేవాలయంలో పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

కొత్తపల్లి: సర్వాయి పాపన్న కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంట గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 137వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, సర్పంచ్‌లు మొగిలి సమ్మయ్య, ఆరె అనిల్ కుమార్ గౌడ్, ఎంపీటీసీలు ఈశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

- పాపన్న జయంతి సందర్భంగా యూత్ ప్రెసిడెంట్ అన్నం ప్రకాష్ ఆధ్వర్యంలో రేకుర్తిలో గల అంధుల ఆశ్రమ పాఠశాలలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. సిరిశెట్టి రాజేశ్‌గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ నాగుల కనకయ్య, రాచమల్ల రాజు, నారోజు రాకేష్ చారి, గోడిశాల రమేస్, శ్రీనాథ్, రాజు గౌడ్, బ్రహ్మచారి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ కల్చరల్: తెలంగాణ గౌడ గీత కార్మిక సంఘం, తెలంగాణ గౌడ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాపన్న జయంతి ఘనంగా జరిగింది. నగరంలోని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ గౌడ గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడిశెల రమేశ్‌గౌడ్, తెలంగాణ గౌడ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనాథ్ గౌడ్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీత వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల రాజాగౌడ్, బీసీ సంఘం నాయకులు ఎన్నం ప్రకాశ్, నాగుల కనకయ్య గౌడ్, స్వామి, రాజశేఖర్, అమర్, సతీష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్: మండలంలోని చామనపెల్లిలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు వెంకటేశం గౌడ్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ గంట శంకరయ్య, ఎంపీటీసీ దొమ్మాటి అశోక్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం వెంకటేశ్, సర్వాయి పాపన్న గౌడ సంఘం మండల అధ్యక్షుడు గంగయ్య గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లా గౌడ్, నాయకులు కొంరయ్య గౌడ్, రాజయ్య గౌడ్, వెంకటేశం గౌడ్, మల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.

- మొగ్దుంపూర్‌లోని కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా బీజేపీ ఓబీసీ సెల్ ఇన్‌చార్జి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై నివాళులర్పించారు. లచ్చయ్య గౌడ్, రాములు గౌడ్, బాలా గౌడ్, రాజా గౌడ్, సతష్ గౌడ్, న్యాలం తరుణ్ గౌడ్, శేఖర్ గౌడ్, అజయ్ గౌడ్, శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయితేజ గౌడ్, రోహిత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


చామనపెల్లిలో నివాళులర్పిస్తున్న గ్రామస్థులు

20న పోస్టల్ పెన్షనర్స్ సర్వసభ్య సమావేశం

టవర్‌సర్కిల్: పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్స్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 20న నగరంలోని హెడ్‌పోస్టాఫీస్‌లో నిర్వహించనున్నట్లు ద కరీంనగర్ డిస్ట్రిక్ పోస్టల్ పెన్షనర్స్, రిటైర్డ్ గ్రామీణ డాక్ సేవక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ ఆశాలు, కార్యదర్శి ఎం లక్ష్మిపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామేశం, కోశాధికారి ఆర్ మల్లేశం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు హాజరై 7వ పే కమిషన్‌పై చర్చిస్తారని పేర్కొన్నారు.

'ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు విడుదల చేయాలని వినతి

సుభాష్‌నగర్: ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులను విడుదల చేయాలని మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన కల్వల పోచమ్మ శుక్రవారం డీఆర్‌వోకు వినతిపత్రం అందజేసింది. ఆమెకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు మంజూరైనట్లు, నిర్మాణ పనులు రూఫ్ లెవల్ వరకు పూర్తయిందని పేర్కొంది. సంబంధించిన బిల్లులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు విన్నవించి రెండు నెలలు గడుస్తున్నా ఇంత వరకు బిల్లు రాలేదని, వెంటనే బిల్లు విడుదల చేయాలని కోరింది.

జగిత్యాల అదనపు జిల్లా జడ్జి సస్పెన్షన్

కరీంనగర్ లీగల్: జగిత్యాల రెండో అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రంజన్‌కుమార్‌ను విధుల నుంచి తొలగిస్తూ శుక్రవారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. గతంలో కరీంనగర్ సబ్ జడ్జిగా బాధ్యతలు నిర్వర్తించిన రంజన్‌కుమార్ అదనపు జిల్లా జడ్జిగా జగిత్యాలకు పదోన్నతిపై బదిలీ అయ్యారు. జగిత్యాలలో ఆయన బాధ్యతలు చేపట్టి నుంచి అవినీతి ఆరోపణలపై ఫిర్యాదులు హైకోర్టుకు వెళ్లినట్లు సమాచారం. హై కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా జడ్జి జగిత్యాల న్యాయవాదులతోపాటు ఇతరుల స్టేట్‌మెంట్లు రికార్డు చేసి హైకోర్టుకు పంపినట్లు తెలిసింది. రంజన్‌కుమార్‌పై ఆరోపణలు సీరియస్‌గా తీసుకున్న హైకోర్టు అతనిపై సస్పెన్షన్‌తోపాటు ఆయన బాధ్యతలు కరీంనగర్ మూడో అదనపు జిల్లా జడ్జికి అప్పజెప్పినట్లు తెలిసింది.

సర్వాయి పాపన్న ఆశయాలు కొనసాగిద్దాం

● ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



మానకొండూర్‌లో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న రసమయి



శంకరపట్నంలో సర్వాయి పాపన్న జయంతి నిర్వహిస్తున్న గౌడ సంఘం నాయకులు

మానకొండూర్: సర్వాయి పాపన్న ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. మానకొండూర్‌లోని స్థానిక పెద్ద చెరువు వద్ద సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా బతుకమ్మ విగ్రహం నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయిపాపన్న బడుగుబలహీన వర్గాలకు రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చరిత్రను గత పాలకులు తొక్కిపారేసారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సర్వాయి పాపన్న, చాకిలి ఐలమ్మ, కొమురయ్య లాంటి మహోన్నత వ్యక్తులను గుర్తించి చరిత్రను పాఠ్యాంశాలలో లిఖించిందని తెలిపారు. అంతకుముందు మండలంలోని కొండపల్కల, ముంజంపల్లిలలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవ సతీష్‌రెడ్డి, ఏయంసీ చైర్మన్, ఉపాధ్యక్షుడు మల్లగల్ల నగేష్, మాడ తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తాల్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీటీసీలు మడుపు శ్యాంసుందర్, జనగాం శంకర్, బొల్లం వెంకట్ స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పారునంది కిషన్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్యాల రాములు, జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని రేణికుంటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, మల్లేశంగౌడ్, పర్శరాంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వీరస్వామి, సంపత్‌గౌడ్, అంజయ్యగౌడ్, రాములు, గ్రామ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని అల్గునూర్ మానేరు వంతెనపై ఉన్న సర్దార్‌పాపన్న విగ్రహానికి బీజేపీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేతిరెడ్డి అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు సంపత్ రెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

గన్నేరువరం: మండల కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు ముత్యం అంజయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వంగర మల్లయ్య గౌడ్, తిరుపతి గౌడ్, రమేశ్ గౌడ్, మల్లేశం గౌడ్, కిషన్ గౌడ్, కోటేష్ గౌడ్, రాజ్‌కోటి గౌడ్, నర్సయ్య గౌడ్, రాములుగౌడ్, కనకయ్య గౌడ్, రామచంద్రం, సత్తయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండల కేంద్రంలో గీత కార్మిక సంఘ సభ్యులు సర్వాయి పాపన్న జయంతిని శుక్రవారం వేర్వేరుగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ సంజీవరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పంజాల సంపత్‌గౌడ్, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు గుడిసెల రాజకొంరయ్య, రాష్ట్ర నాయకుడు పెంటయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తెన్న, జిల్లా అధ్యక్షుడు పరుశారామ్‌గౌడ్, కేశవపట్నం ఎంపీటీసీ2 గుర్రం రామస్వామిగౌడ్, గీత కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అల్గునూరులో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

'రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి'

శంకరపట్నం: ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేలా చర్యలు చేపట్టాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మీ డిమాండ్ చేశారు. శుక్రవారం చాకలి మహా పాదయాత్ర శంకరపట్నం చేరుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సాధన సమితికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని పెద్దఎత్తున పాదయాత్రను ఖమ్మంలో ప్రారంభించామని తెలిపారు.పాదయాత్ర ప్రారంభమై 48రోజులు దాటిందన్నారు. అక్టోబర్ 13న హైద్రాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వెంకటప్ప, శ్రీను, మాజీ సర్పంచ్ దండు సాయిల్, కొండాల్, తిరుపతి, శంకరయ్య, తదిరతులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవకుడిలా పని చేస్తా

● ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్: ప్రజలకు సేవకుడిగా పని చేస్తా అని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని నుస్తులాపూర్‌లో గొర్రెల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కేసీఆర్ సబ్సిడీపై గొర్రెలు పంపిణీ కార్యక్రమం ప్రవేశ పెట్టారని తెలిపారు. ప్రభుత్వం అందించిన గొర్రెలను కాపాడుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గొర్రెలను అమ్ముకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం గొర్రెలకు బాగా డిమాండ్ ఉందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి గొర్రెలు దిగుమతి అవుతున్నాయని, కరీంనగర్‌కు కూడా హైదరాబాద్ నుంచి వస్తున్నాయన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు లక్షా 25 వేలు ప్రభుత్వం ఏడాదికి ఖర్చు చేస్తుందని చెప్పారు. విద్యుత్ కోసం సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నాలు చేసే రోజులు పోయాయని ఇప్పుడు ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇస్తుందని తెలిపారు. ఎస్ఆర్ఎస్పీ ఎగువ ప్రాంత గ్రామాలకు తోటపల్లి వరద కాలువ ద్వారా నీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బూడిద ప్రేమలత, నుస్తులాపూర్ సర్పంచ్ శ్రీనివాసరావు, జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ, ఉపసర్పంచ్ అనితరెడ్డి, తహసీల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో పవన్‌కుమార్, ఇందిరానగర్ సర్పంచ్ మెంగని రమేశ్, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ రావుల రమేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల నర్సయ్య, వెటర్నరీ ఏడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన కరీంనగర్ రూరల్ ఏసీపీ

తిమ్మాపూర్: వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిమజ్జన ఏర్పాట్లను కరీంనగర్ రూరల్ ఏసీపీ తిరుపతి పర్యవేక్షించారు. అల్గునూర్ వద్ద ఉన్న కాకతీయ కాలువ, మానకొండూర్ చెరువులో ప్రతిసారి గణేశ్ నిమజ్జనం చేస్తారు. ఈసారి కూడా నిమజ్జనానికి సంబంధించి ముందస్తుగా ఏర్పాట్లను తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్‌రావు, ఎల్ఎండీ ఎస్సై కృష్ణారెడ్డి, మానకొండూర్ ఎస్సై ఇంద్రసేనారెడ్డి తదితరులు పరిశీలించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ రవికుమార్

మానకొండూర్: గణేశ్ నిమజ్జనాన్ని పురష్కరించుకొని కరీంనగర్ రూరల్ ఏసీపీ తిరుపతి శుక్రవారం మానకొండూర్‌లోని పెద్ద చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నామని వివరించారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ సీఐ కరుణాకర్‌రావు, స్థానిక ఎస్సై ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.

శంకరపట్నం: గోవధ నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని హుజూరాబాద్ రూరల్ సీఐ ఎ రవికుమార్ కోరారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పశువులను వధించడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవులను వధించడం నేరమన్నారు. ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఏసీపీ తిరుపతి

గోవులను విక్రయించడం, కొనుగోలు చేయడంలో నిబంధనలు పాటించాలని సూచించారు. వినాయక, బక్రీద్ ఉత్సవాలను ప్రేమానురాగాలతో నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎల్ శ్రీను, ముస్లిం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈవో

మానకొండూర్: మండలంలోని సదాశివపల్లి ప్రభుత్వ పాఠశాలను జిల్లా విద్యాధికారి పెగుడ రాజీవ్ శుక్రవారం సందర్శించారు. ఆగష్టు ఒకటి నుంచి 60 రోజుల పాటు జరిగే అభ్యసనాభివృద్ధి కార్యక్రమం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అభ్యసనావృద్ధి కార్యక్రమంలో విద్యార్థులందరూ తెలుగు, ఆంగ్లం, గణితంలలో కనీస సామార్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రగతి, రికార్డులు, గ్రూపుల వివరాలను అడిగి తెలసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకుడు కె. రమేశ్‌రావు, జిల్లా అధికారులు రాజాభాను చంద్రప్రకాశ్, అనురాధ, శ్రీనివాస్, మండల విద్యాధికారి మియాపురం మధుసుదనాచారి పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

సామాజిక సేవ అలవాటు చేసుకోవాలి

శంకరపట్నం: నిరుపేదలకు సహాయ చేయడాన్ని అందరూ అలవాటు చేసుకోవాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కేశవపట్నంలో సామాజిక ఉద్యమ నాయకురాలు స్వర్గీయ రావుల అమృతమ్మ స్మారకార్థం ఆమె కుమారులు శంకరయ్య, ప్రభాకర్ కొనుగోలు చేసిన కుట్టు మిషన్లను డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ నిరుపేద మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సేవా భావాన్ని అలవాటు చేసుకుంటే గుర్తింపు ఉంటుందన్నారు. యువత చెడు మార్గాలను వీడి సమాజ సేవలో ముందుడాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఉకంటి మధుకర్, జిల్లా కార్యదర్శి కన్నబోయిన జంపయ్య యాదవ్, సీనియర్ నాయకులు అరీఫ్, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్

మానకొండూర్: మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్ సూచించారు. మండలంలోని కొండపల్కల, గంగిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం యంఆర్ వ్యాక్సిన్‌ల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రవేటు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 9నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ యంఆర్ వ్యాక్సిన్‌ను వేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాల ప్రదీప్‌రావు, సీహెచ్‌వో సయ్యద్ అఫ్జల్, ఏఎన్‌యంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



టీకాలను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

నేడు మండల సర్వసభ్య సమావేశం

గన్నేరువరం: గన్నేరువరం, బెజ్జంకి ఉమ్మడి మండలాల సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ంపీడీవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎంపీపీ ఒగ్గు దామోదర్, జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు హజరవుతారన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ అధికారులు, గౌరవ సభ్యులు హాజరు కావాలని కోరారు.

నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

తిమ్మాపూర్: నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు అని జ్యోతిష్మతి కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు అన్నారు. మండలంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రముఖ మానసిక నిపుణులు ఆర్ రవికాంత్‌తో శుక్రవారం ఇన్స్పిరేషనల్(మోటివేషనల్) తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైశాలి, కళాశాల డైరెక్టర్ వెంకట్రావ్, ట్రైనింగ్ అండ్‌ప్లేస్‌మెంట్ ఆఫీసర్ విశ్వప్రకాశ్, ఏఓ ప్రభాకర్, హెచ్‌ఓడీ సమ్మయ్య పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ.. మీకోసం..మీ వెంటే

ప్రజలకు జమ్మికుంట పోలీసుల స్నేహహస్తం



సీసీ కెమెరాల కంట్రోల్ రూం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

జాతీయస్థాయిలో ప్రశంసలు పొందుతున్న జమ్మికుంట పోలీసులు మరో వినూత్న ప్రయోగంతో ప్రజల మన్ననలను పొందడానికి ముందుకు వచ్చారు. ఒకప్పుడు తెలంగాణ జిల్లాల్లో పోలీస్ స్టేషన్ అంటే నరకకూపంగా భావిస్తూ అటువైపు వెళ్లాలంటే భయపడే పరిస్థితి. ఇప్పటికీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే ఎందుకొచ్చిన బాధ అంటూ సమస్యలున్నా, తగాదాలున్నా బయటే సర్దుబాటు చేసుకునేందుకే ఆసక్తి చూపించేవారు ఎక్కువ. పోలీసులంటే రాక్షసులో, శత్రువులో కాదని, వారు మీ స్నేహితులేననే భావన కల్పించడానికి జమ్మికుంట పోలీసులు పట్టణ పోలీస్ స్టేషన్‌ను మోడల్ పోలీస్‌స్టేషన్‌గా తీర్చిదిద్దారు. పాత పోలీస్ స్టేషన్ రూపురేఖలు మార్చి కొత్త భవనంగా మెరుగులు అద్దారు. ఆహ్లాదకరమైన గార్డెన్, అడుగడుగునా నూతనత్వం, జవాబుదారీతనం ఉండేలా ఏర్పాట్లు చేశారు. అక్కడికి వచ్చినవారెవరూ డ్రెస్‌లో ఉన్న పోలీసులను చూస్తే తప్ప పోలీస్ స్టేషన్‌కు వచ్చామనే భావన కలగని విధంగా తీర్చిదిద్దారు.

● ప్రజలకు సాదర స్వాగతం..

పోలీస్ స్టేషన్ కాంపౌండ్ బయట వాహనాలు పార్కింగ్ చేసుకుంటుంటే అక్కడ ఉన్న 'డియర్ సిటిజన్ వెల్‌కం టు పోలీస్ స్టేషన్' అనే నినాదం స్వాగతం పలుకుతుంది. పోలీస్ స్టేషన్‌లోకి అడుగు పెడుతుంటే 'ఫర్ యూ.. విత్ యూ ఆల్వేస్' అనే నినాదం అక్కడికి వచ్చిన వారికి భయం దూరంచేసి భరోసాను కల్పిస్తుంది. ఆవరణలోని పూలమొక్కలు, కూరగాయల మొక్కలు ఆహ్లాదాన్ని సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వారిలో బెరుకును దూరం చేస్తాయి. పోలీస్ స్టేషన్ అంటే రకరాల వాసనలతో కంపుకొట్టే లాకప్‌రూంలు గుర్తొస్తాయి. ఇక్కడ మాత్రం పరిశుభ్రత వెల్లివిరియడంతోపాటు లోపలికి అడుగిడడంతోనే కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసిన రిసెప్షన్‌లో బాధ్యులు మనకు సహాయమందించడానికి సిద్ధంగా ఉంటారు. మనం వచ్చిన పనిని



రిసెప్షన్

తెలుసుకొని ఎవరిని కలవాలో సూచిస్తారు. పోలీసుల చొక్కాలపై నేమ్‌ప్లేట్‌లే కాకుండా వారు కూర్చుండే స్థానాల్లో టేబుళ్లపై వారి ఫోటో పేరుతో సహా ముద్రించిన బోర్డులుంటాయి. ఎవరేమిటో అడగకుండానే తెలుసుకునే వెసులుబాటు ఉంటుంది.

● పట్టణంలోని ప్రతి కదలికను గుర్తించే కమాండ్ కంట్రోల్ రూం

పట్టణంలో పలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన 61 సీసీ కెమెరాలను కలుపుతూ కంట్రోల్‌రూంను ఏర్పాటు చేశారు. 365 రోజులు 24 గంటలపాటు నిత్యం కెమెరాలు ఆ యా ప్రాంతాల్లో జరుగుతున్న సంఘటనలన్నింటిని చిత్రీకరిస్తే స్టేషన్‌లోనే కూర్చొని అప్రమత్తంగా నేరాలను అరికట్టే ప్రక్రియలో పోలీసులు నిమగ్నమయ్యేలా దీనిని ఏర్పాటు చేశారు. ఆకర్షణీయంగానే కాకుండా సాంకేతికంగా కూడా పోలీస్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేశారు. పోలీస్ స్టేషన్లలో పాత గోనె సంచుల్లోనో, మురికితో నలుపెక్కిన గుడ్డ పెగుల్లోగాని కట్టలుగా కట్టి ఒక రూంలో మూలన పడేసి ఉండే నేరాల, నేరస్థుల ఫైళ్లన్నీ ఇప్పుడు అందమైన ఫైల్ రేపర్లతో సంవత్సరాల వారీగా, నెలల వారీగా పేర్చారు. నిమిషంలో దానిని తీసి ఇచ్చే విధంగా కప్‌బోర్డులు ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచారు. పోలీస్ స్టేషన్‌ను మన ఇంటికో, బంధువుల ఇం టికో వచ్చినట్లు ఉండే భావన కలిగేలా తీర్చిదిద్దారు. దీనికి స్థానిక సీఐ ప్రశాంత్‌రెడ్డి చొరవ, కృషి కారణమైతే ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీపీ కమలాసన్‌రెడ్డి మార్గదర్శకత్వం ముందుకు నడిపించింది. హైదరాబాద్‌లోని అబిడ్స్, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లు మాత్రమే మోడల్ పోలీస్ స్టేషన్లుగా నిలుస్తుండగా ఇప్పుడు వాటి సరసన కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని జమ్మికుంట చేరింది. జమ్మికుంటతోపాటు రామడుగు, కరీంనగర్ త్రీటౌన్‌ను మోడల్ పోలీస్ స్టేషన్లుగా తీర్చిదిద్దడానికి సీపీ కమలాసన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారు.

● ప్రజల భాగస్వామ్యంతో...

జమ్మికుంటలో 61 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి అక్కడి వ్యాపార, వాణిజ్య వర్గాలు, పుర ప్రముఖులు తోడ్పాటునందించి తమ పట్టణాన్ని నేరరహిత పట్టణంగా తీర్చిదిద్దాడానికి భాగస్వాములయ్యారు. వీరి స్ఫూర్తితో కమిషనరేట్ పరిధి మొత్తంలో ప్రజలందరిని భాగస్వాములు చేసేందుకు 'నేను సైతం' అ నే కార్యక్రమానికి రూపకల్ప న చేశారు. ప్రతి పౌరుడికి నేను సైతం కరీంనగర్ భద్రత, రక్షణలో పాల్గొంటాను అనే భావం కలిగేలా దీనికి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎక్కువ మంది చిన్న మొత్తాల్లో ఖర్చు తో తమకు తాము రక్షణ కల్పించుకోవడంతోపాటు నేరాలను అరికట్టేందుకు తోడ్పడేలా దీన్ని రూపకల్పన చేశారు. నాలుగు సీసీ కెమెరాల యూనిట్‌ను నెలకొల్పడానికి ముందుకు వచ్చేందుకు ప్రజలను ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశం. అపార్ట్‌మెంట్‌లు, ఫంక్షన్‌హాళ్లు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, షాపింగ్ కాంప్లెక్సులు, సూపర్ మార్కెట్లు, పాఠశాలలు, సినిమా హాళ్లు, హోటళ్లు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో ఇలాంటి యూనిట్లను ఏర్పాటు చేసి ఆయా పోలీస్ స్టేషన్ల కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం కల్పించి నిరంతరం పరిశీలిస్తూ నేరాలు జరగకుండా నియంత్రించేందుకు దీనిని కమిషనరేట్ పరిధిలో అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఈ కార్యక్రమానికి జమ్మికుంటలో శ్రీకారం చుట్టారు.

మెడికల్ కళాశాల కోసం ఆందోళన కొనసాగిస్తాం

● ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం ● మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం కేసీఆర్ తాను ఇచ్చిన హామీని అమలు చేస్తూ కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు ఈ జిల్లాకు మెడికల్ కళాశాల కావాలో వద్దో స్పష్టం చే యాలని, ఈ కళాశాల అవసరం ఉందో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం ఇచ్చిన హామీని మూడు సంవత్సరాలైనా అమలు చేయకపోవడంతో తాను ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నానని, ఐ దు రోజుల నిరాహార దీక్ష తర్వాత మొండి వైఖరితో ప్రభుత్వం బలవంతంగా ఆసుపత్రికి తరలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చేసిన సూచన మేరకు దీక్షను విరమించానని ఇందుకు సహకరించిన అందరికి కృతజ్ఞతలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల్లో ఇక్కడ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయకపోతే ఆందోళన చేపడతామని ఆయన అన్నారు. సంతకాల సేకరణ, ఉత్తరాలు రాయడంలాంటి అనేక రకాల ఉద్యమ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని ఆయన చెప్పారు. మూడు సంవత్సరాలక్రితం సీఎం ఇచ్చినహామీని అమలు చేయాలని కోరుతున్నామే తప్ప కొత్త డిమాండేమి ప్రభుత్వం ముందు ఉంచలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఇక్కడ మెడికల్ కళాశాల స్థాపించడానికి ఫిజుబిలిటీ లేదని నివేదిక ఇచ్చారని పేర్కొంటున్న ప్రభుత్వం ఆ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. 24 గంటల కరెంట్ వద్దని దేశమంతా తెలిసేలా ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లేలా రోడ్డెక్కమని ప్రజలకు సూచిస్తున్న మంత్రి కేటీఆర్‌కు తాను ఐదు రోజులు నిరాహార దీక్ష చేస్తే కనిపించలేదా ఆ దీక్షను బలవంతంగా ఎత్తేయడంతోపాటు దీక్షకు మద్ధతుగా వస్తే అణిచివేస్తామని విద్యార్థులను బెదిరించిన విషయం తెలియలేదా అని ప్రశ్నించారు. ఒకవైపు కరెంట్ వద్దని ప్రజలను రోడ్డెక్కమంటూ, మరోవైపు నిరాహార దీక్షను భగ్నంచేసి అణిచివేసే ద్వంద వైఖరి ఏమిటని ఆయన మంత్రిని ప్రశ్నించారు. మీరు చెబుతున్న విధంగా మేం కూడా రోడ్డెక్కి మీ కారు అద్దాలు పగలగొడితే అప్పుడు మీకు తెలిసి స్పందిస్తారా అని ప్రభాకర్ ప్రశ్నించారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

ప్రభుత్వం వెంటనే మెడికల్ కళాశాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులివ్వాలని, లేని పక్షంలో ఏ పోరాటానికైనా వెనుకాడమని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డి శంకర్, ఆకుల ప్రకాశ్, వొంటెల రత్నాకర్, కర్ర రాజశేఖర్, ఎలగందుల మునీందర్, బుచ్చిరెడ్డి, పొన్నం స త్యం, మధు, గుగ్గిళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎన్ఐవోఎస్ అక్షరాస్యత పరీక్ష

కరీంనగర్ టౌన్: నేషనల్ లిటరసీ మిషన్(ఎన్ఎల్ఎం) న్యూఢిల్లీ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో 15వ రౌండ్ ఎన్ఐవోఎస అక్షరాస్యత పరీక్షను ఈ నెల 20న నిర్వహించనున్నట్లు జిల్లా వయోజన విద్యా ఉపసంచాలకులు ఎం జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 10 వేల లక్ష్యం కేటాయించగా ప్రస్తు అక్షరాస్యత కార్యక్రమంలో నమోదైన అభ్యాసకులందరితోపాటు గత ఐదు దశల్లో సి గ్రేడ్ వచ్చినవారిచే పరీక్ష రాయించడానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని 1022 గ్రామ పంచాయతీల్లో ఈ పరీక్ష 20 ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నూతన అక్షరాస్యులు, బడి మధ్యలో మానేసినవారు, ఎన్ఐవోఎస్ పరీక్షలో సీ గ్రేడ్ వచ్చిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళకు తీవ్రగాయాలు

కరీంనగర్ టౌన్: నగరంలోని ఐదవ డివిజన్ పరిధిలో శుక్రవారం ఓ మహిళ విద్యుదాఘాతానికి గురై తీవ్రగాయాలపాలైంది. కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆసంపల్లి అనిత (40) ఇంటిపై నిలిచిన వర్షపు నీటిని తొలగించేందుకు ఐరన్ రాడ్‌తో పైకి వెళ్లగా ప్రమాదవశాత్తు ఆ ఇంటిపై నుంచి వెళ్లిన విద్యుత్ తీగెలకు రాడ్ తగులడంతో ఆమె తీవ్రగాయాలతో కుప్పకూలింది. వెంటనే ఆమెను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమెను హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించడంతో అక్కడికి తరలించారు.

రౌడీ, అనుమానిత షీటర్ల బైండోవర్

రామడుగు: రామడుగు మండలంలోని మూడు గ్రామాలకు చెందిన ఒక రౌడీ, ముగ్గురు అనుమానిత షీటర్‌ను తహసీల్దార్ ముబీన్ అహ్మద్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ నరేష్‌రెడ్డి తెలిపారు. వన్నారంకు చెందిన రౌడీ వరాల రాములు గోపాల్ రావుపేటకు చెందిన గంగాధర వెంకటేష్, రేణికుంట గంగయ్య, వెలిచాలకు చెందిన మచ్చ కిరణ్ అనే అనుమానితులను గణేష్ నవరాత్రోత్సవాలు, భక్రీద్‌ల సందర్భంగా బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అలాగే మండలంలోని మోతె వాగు నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ నరేష్‌రెడ్డి తెలిపారు..

ఎంఆర్ వ్యాక్సిన్ వికటించి బాలికకు అస్వస్థత

● జ్వరం ఉన్నప్పుడు వ్యాక్సినేషన్ నిలిచిన మాటలు.. ● ప్రాణపాయ స్థితిలో బాలిక


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శరణ్య

మల్యాల : ఒక టీకా రెండు వ్యాధుల నయం నినాదంతో వేసిన మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వికటించింది. దీంతో ఏడవ తరగతి చదువుతున్న బాలిక తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణపాయ స్థితికి చేరుకుంది. మాటలు నిలిచిపోగా జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మల్యాల మండల కేంద్రానికి చెందిన రాపల్లి వెంకటేష్, చంద్రకళల కుమార్తె శరణ్య(12) మల్యాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతోంది. గురువారం ప్రభుత్వం 9నుంచి 17ఏళ్ల లోపు చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సినేషన్ ప్రారంభించగా మల్యాలలోని శరణ్యకు కూడా వ్యాక్సిన్‌ను వైద్య సిబ్బంది వేశారు. కాసేపటికే జ్వరం వచ్చింది. వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వలేదు. పాఠశాలలోనే బిస్కెట్ ప్యాకెట్, జ్వరం టాబ్లెట్ అందించి కాపేపు విశ్రాంతినిచ్చారు. సాయంత్రం ఇంటికి వెళ్లిన శరణ్య పరిస్థితి తీవ్రమైంది. మరునాడు ఉదయం మాటలు కూడా మాట్లాడలేని పరిస్థితికి చేరుకుంది. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన తల్లిదండ్రులు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా వారి సూచనల మేరకు జగిత్యాలలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పలు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. అయినప్పటికీ మాటలు రాకపోగా కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈవో రాఘవరెడ్డి, ఎంపీటీసీ వెంకన్నలు దగ్గరుండి వైద్య సేవలు పర్యవేక్షించారు. బాలికను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జ్వరం వచ్చిందని చెప్పింది..

శరణ్య తల్లి చంద్రకళ

పాఠశాలలో వ్యాక్సినేషన్ అనంతరం ఇంటికి వచ్చిన తరువాత జ్వరం వచ్చిందని చెప్పింది. వ్యాక్సిన్ వేశాక జ్వరం మామూలే కదా అనుకున్నాం. ఇంజక్షన్ అంటే శరణ్యకు చాలా భయం. శరణ్య పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.

వ్యాక్సిన్ వేసేటప్పుడు బాగుంది..

అరుణ్ కుమార్, వైద్యులు, పీహెచ్‌సీ మల్యాల

శరణ్యకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేటప్పుడు జ్వరం రాలేదు. తరువాత కొంచెం జ్వరం వచ్చిందని అన్నారు. సీజనల్ వైరస్ వల్ల ఆమె అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చికిత్స పొందుతుంది.

21న డీఎస్ఈ ముట్టడిని విజయవంతం చేయండి

సుభాష్‌నగర్: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న తలపెట్టిన డీఎస్ఇ ముట్టడిని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం 26559 మెమో ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం చేసిందని పేర్కొన్నారు.

342 జీవో ద్వారా అర్హులైన ఎస్సీ, ఎస్టీ ఉ పాధ్యాయులు ఉన్నత చదువులు చదువుకునేందుకు 1977లో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అప్పటి ఐఏఎస శంకరన్ జీవో విడుదల చేశారని తెలిపారు. 342 జీవో ద్వారా చాలా మంది ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివి జూనియర్ లెక్చరర్లు, ప్రొఫెసర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అయ్యారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్లు చేసి ఓ ర్వ లేని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు తప్పుడు సమాచారంతో అప్పటి ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించి తప్పుదోవ పట్టించి 26559 మెమో తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ ప్రమోషన్లు దెబ్బతీశారని ఆరోపించారు. 26559 మెమోను రద్దు చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అనేక వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నాయని అందుకే 21న డీఎస్ఇ ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు.

ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

సారంగాపూర్ : ఒంటరితనం తట్టుకోలేక మనస్థానం చెంది మండల కేంద్రానికి చెందిన చెట్లపల్లి ఎల్లయ్య(70) అనే వృద్ధుడు శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎల్లయ్య భార్య చాలా ఏళ్ల క్రితం మృతి చెందింది. ఎల్లయ్యకు ముగ్గురు కొడుకులున్నారు. వారికి పెళ్లిళ్లు చేశాడు. భార్య చనిపోయినప్పటి నుంచి ఒంటరి జీవితం గడుపుతున్నాడు. శుక్రవారం ఉదయం ఇంట్లో కనిపించకపోవడంతో కొడుకులు గాలించారు. తన పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకుని మృతి చెంది కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలాన్ని ఎస్సై రణధీర్ కుమార్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు, జరిమాన

పెద్దపల్లి టౌన్: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో వ్యక్తికి శుక్రవారం జూనియర్ సివిల్‌జడ్జి రాజేందర్ పదిరోజుల జైలు శిక్ష, రూ.500 జరిమాన విధించారు. పదిరోజుల క్రితం కమాన్‌చౌరస్తాలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా వెస్ట్‌గోదావరిజిల్లా పాలకొల్లు నుంచి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి కొబ్బరి కాయల లోడ్‌తో వెళ్తున్న లారీని పోలీసులు ఆపారు. డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోవడంతో బస్టాండ్ వద్ద ఉన్న పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడ ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్ లారీని ఆపే ప్రయత్నం చేసినా అక్కడా తప్పించుకున్నాడు. ఎస్ఐ లారీని వెంబడించి బందంపల్లి వద్ద లారీని పట్టుకున్నారు. డ్రైవర్, క్లీనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు చిత్తుగా మద్యం తాగి ఉన్నట్లు గుర్తించారు. వాహనం నడుపుతున్న వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్‌కూడా లేదు. దీంతో పైడిపాటి దుర్గారావుకు జడ్జి జైలుశిక్ష, జరిమాన విధించారు.

ఎల్లమ్మ దేవాలయంలో చోరీ

బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

ఓదెల: మండలంలోని పొత్కపల్లి ఎల్లమ్మ దేవాలయంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయం తాళం, హుండీని ధ్వంసం చేసి అందులో ఉన్న దాదాపు రూ.3వేలు, ఎల్లమ్మ విగ్రహంపై ఉన్న తులంన్నర బంగారు మంగళసూత్రం, 4 తులాల వెండిమట్టెలు అమ్మవారి వెండి ముక్కుపుడకను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ మేరకు పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. చోరీ జరిగిన తీరుపై ఇన్‌చార్జి ఎస్ఐ దేవేందర్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మట్టి వినాయకులను పూజిద్దాం

ఉమ్మడి జిల్లాలో 17,750 మట్టి వినాయకుల పంపిణీ

జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టర్ ఆఫ్ పారీస్ వినాయక విగ్రహాలను కాకుండా మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు తుల ఉమ అన్నారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులతో మట్టి వినాయక విగ్రహాల పంపిణీపై సమావేశం నిర్వహించారు.


మాట్లాడుతున్న తుల ఉమ

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి వినాయకులను మాత్రమే పూజించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని కోరారు. నగరాల్లో, గ్రామాల్లో సామూహికంగా జరిపే గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌ను దూరం ఉంచి మట్టి ప్రతిమలనే వాడలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా 17,750 విగ్రహాలను తెప్పిస్తున్నామని, ఇందులో అన్ని రకాల సైజులవి ఉంటాయని అన్నారు. ఆయా మండలాలకు జడ్పీటీసీ సభ్యుల ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు. విద్యార్థులు, యువకులు, కాలనీ సంఘాలు, అపార్ట్‌మెంట్ సంఘాలు పెద్ద వినాయకులను ఉచితంగా తీసుకపోవచ్చునని ఆమె తెలిపారు. ప్రకృతిని రక్షించాలని, చెరువులోని నీళ్లను పరిశుభ్రంగా ఉంచాలని అందులోని చేపలు ఇతర జీవరాశులకు హాని లేకుండా చేయాలని, అందుకు మట్టి వినాయకులనే పూజించి నిమజ్జనం చేయాలని ఆమె కోరారు. ఈ నెల 20 నుంచి వినాయకుల విగ్రహాల పంపిణీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి మండల అధ్యక్షుడు తొగిటి అంజయ్య, దురిశెట్టి ప్రభాకర్, జె అంజయ్య, చందా రామకృష్ణ, కిరణ్‌రావు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి సిరిసిల్ల ఆదర్శంగా ఉండాలి

● పురపాలక, ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు ● సిరిసిల్లలో మంత్రి పోచారంతో కలిసి పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: కాళేశ్వరం ఎత్తిపోతలతో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అంది జిల్లా సస్యశ్యామలంగా మారనుందని, సిరిసిల్ల అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండాలని పురపాలక ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు అన్నారు. సిరిసిల్ల మండలం సర్థాపూర్ వద్ద నూతనంగా రూ. 10 కోట్లతో నిర్మించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనాల సముదాయాన్ని, రూ. 3 కోట్లతో నిర్మించిన వ్యవసాయ గోదాంలను వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. సిరిసిల్లలో నూతనంగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ కులవృత్తుల ద్వారా ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గొల్ల కుర్మలకు జిల్లాలో మొదటి విడతలో 16,200ల యూనిట్లకు గానూ, 2,400ల యూనిట్లను అందించామని తెలిపారు. కలెక్టర్లే గొర్రెలు, చేప పిల్లల కొనుగోలు కోసం ఉరుకులు పరుగుల మీద వెళ్తున్నారన్నారు. పాకాల చెరువు వద్ద పెంచిన తాళ్లను ఇప్పటికే గీత కార్మికులు పరిశీలించారని చెప్పారు. తాటి మొక్కలు పెంచడానికి జిల్లాలోని ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తామని వెల్లడించారు. భూమితో పాటు ఉచితంగా తాటి మొక్కలు, డ్రిప్ స్పింకర్లను కూడా అందిస్తామని తెలిపారు.

ఒకప్పుడు అసెంబ్లీ సమావేశాలంటే ప్రభుత్వం భయపడుతుం డేదని, ప్రతిపక్షాలు ఎండిపోయిన వరి, మొక్కజొన్న కంకులు పట్టుకొని కరెంట్, సాగునీరు లేదని ప్రదర్శనలు చేసేవారని గుర్తుచేశారు. ఇప్పుడు అసెంబ్లీ ఏలా నడుస్తుందో ప్రజలు గమనించాలని కోరారు. ప్రభుత్వం మాట్లాడుతుంటే వినే ఓపిక లేక ప్రతిపక్షాలే పారిపోతున్నాయని విమర్శించారు. అందుకు కేసీఆర్ నాయకత్వం, అమలు చేస్తున్న పథకాలే నిదర్శనమని స్పష్టం చేశారు. రైతులకు రూ. 70 వేల కోట్ల రుణమాఫీ చేశామని, సిరిసిల్లలోనే రూ. 240 కోట్లు మాఫీ చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి రూ. 4 వేల చొప్పున రెండు పంటలకు పెట్టుబడి ఇవ్వబోతుందని తెలిసి ఢిల్లీ పెద్దలే నోరెళ్లబెట్టారన్నారు. పంజాబ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణలో రుణమాఫీ ఏలా చేశారో తెలుసుకొని రమ్మని బృందాన్ని పంపించిందని తెలిపారు. అది ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు మాత్రం అర్థం కావడం లేదని విమర్శించారు.

ఒకప్పుడు కరెంటు కోసం రైతులు సబ్‌స్టేషన్‌లను ధ్వంసం చేసి కేసుల పాలయ్యేవారన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తామంటే, రేతులే వద్దని ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందంటే, కేసీఆర్ నాయకత్వ పటిమను గుర్తించాలని కోరారు.



కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పోచారం

ఎంపీ వినోద్‌కుమార్ తెలంగాణకు రెండు కృషి విజ్ఞాన కేంద్రాలను మంజూరు చేయించారని, సిరిసిల్ల, పాలమూరు జిల్లాల్లో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. నేత కార్మికులకు ప్రభుత్వం నుంచి రూ. 225 కోట్ల ఆర్డర్లు ఇచ్చి ప్రతి నెలా రూ. 15 వేలకు పైగా వేతనం అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. నేత కుటుంబాల ఆడపడుచులకు ఉపాధి అవకాశాల కోసం త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపెరల్ పార్కును ఏర్పాటు చేసుకోబోతున్నామని స్పష్టం చేశారు. మరమగ్గాల ఆధునీకరణ, యారన్ బ్యాంక్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. సమావేశంలో ఎంపీ వినోద్‌కుమార్, జడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎమ్మెల్యే రమేష్‌బాబు, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, కలెక్టర్ కృష్ణభాస్కర్, వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రవీణ్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్‌రెడ్డి, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీవో పాండురంగ, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, జడ్పీటీసీ పూర్మాణి మంజుల, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, ఏఎంసీ చైర్మన్ జిందం చక్రపాణి, జడ్పీటీసీలు శరత్‌రావు, తోట ఆగయ్య, సిద్ధం వేణు, ఎంపీపీలు జూపల్లి శ్రీలత, అక్కరాజు శ్రీనివాస్, గంగసాయవ్వ, ఎలుసాని సుజాత, మాజీ ఎంపీపీ గోపాల్‌రావు, సర్పంచ్ అగ్గిరాములు, మాజీ సెస్ చైర్మన్లు చిక్కాల రామారావు, అల్లాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

22న హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 22న ఉమ్మడి జిల్లా సబ్‌జూనియర్ బాలుర (అండర్-15) జట్టు ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. రామడుగు మండలంలోని జడ్పీహెచ్ఎస్ మైదానంలో ఉదయం 10 గంటల నుంచి పోటీలను నిర్వహించనున్నామని జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి నర్సయ్య, బాసరవేణి లక్ష్మన్ తెలిపారు. 1-1-2002 తర్వాత జన్మించిన వారు పోటీలకు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు జనన ధ్రువపత్రంతో పీడీ రవికుమార్‌కు రిపోర్టు చేయాలని తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 29, 30,31 తేదీల్లో రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు 9963102377లో సంప్రదించాలన్నారు.

‘ఈటలకు 50 లక్షల చెక్కు అందజేత’

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: స్థానిక రోడ్లు, భవనాల విశ్రాంతి గృహంలో ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌కు ఎన్టీపీసీ యాజమాన్యం కార్పొరేట్ సామాజిక భద్రత కార్యక్రమం కింద ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పాఠశాలలకు డ్యూయల్ డెస్క్‌లను పంపిణీ చేయడానికి 50 లక్షల చెక్కును శుక్రవారం అందజేశారు. డ్యూయల్ డెస్క్‌లకు కోటి రూపాయలు ఇస్తామన్న ఎన్టీపీసీ యాజమాన్యం ఇదివరకే 50 లక్షలు ఇచ్చారని, మళ్లీ ఇప్పుడు ఎన్టీపీసీ హెచ్‌ఆర్‌హెడ్ ఎంఎస్ రమేశ్, సీఎస్సార్ డిప్యూటీ మేనేజర్ ఈ జీవన్‌రాజు 50 లక్షల చెక్కును అందజేశాని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎన్టీపీసీ హెచ్‌ఆర్‌హెడ్ ఎంఎస్ రమేశ్, సీఎస్సార్ డిప్యూటీ మేనేజర్ ఇ జీవన్‌రాజు, ముఖ్య ప్రణాళికా అధికారి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు



మంత్రికి చెక్కు అందజేస్తున్న ఎన్టీపీసీ అధికారులు

న్యాయమడిగితే థర్డ్ డిగ్రీ ప్రయోగించడమా?

● బాధ్యులైన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలి ● భూనిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

లక్ష్మీనగర్: న్యాయం చేయాలని అడిగిన సుందిళ్ల బ్యారేజికి సంబంధించిన భూనిర్వాసితుడిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి చితకబాదడం ఏమిటని భూనిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి స్వామి, భూనిర్వాసితుడు చంద్రమోహన్ ప్రశ్నించారు. సుందిళ్ల బ్యారేజీ నిర్మాణం కోసం మంథని మండలం సిరిపురం గ్రామస్థులు తమ భూములను ఇచ్చారని, నష్టపరిహారం కింద ఎకరానికి రూ.8లక్షలు ఇచ్చారన్నారు. ఇతర ప్రాంతాల్లోని భూనిర్వాసితులకు అదనంగా చెల్లించిన మొత్తాన్ని సుందిళ్ల భూనిర్వాసితులకు వర్తింప చేస్తామని ఒప్పంద సమయంలో అధికారులు మాట ఇచ్చారని వారు తెలిపారు. నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని తన భూమిలో శాంతియుతంగా నిరసన తెలిపినందుకు చంద్రమోహన్‌పై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రభుత్వం బాధ్యులైన పోలీసులపై తగిన చర్యలు తీసుకొని బాధితులకు అదనపు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కార్పొరేటర్లు బొంతల రాజేష్, కొలిపాక సుజాత, తానిపర్తి గోపాల్‌రావు, శైలజ, వెంగళ పద్మ, వంగ శ్రీనివాస్, తిప్పారపు శ్రీనివాస్, ముస్తాఫా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్, మహంకాళి స్వామి

మంథని ఎస్సైపై చర్యలు తీసుకోవాలి..

- సీపీకి భూనిర్వాసితుడి వినతి

గోదావరిఖని: తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన మంథని ఎస్సై ఉపేందర్‌పై చర్యలు తీసుకోవాలని మంథని మండలం సిరిపురం గ్రామానికి చెందిన భూనిర్వాసితుడు చంద్రమోహన్ రామగుండం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం సీపీ కార్యాలయంలో అతడు వినతిపత్రం సమర్పించాడు. ఎస్సై ఉపేందర్‌రావు 11వ తేదీన మధ్యాహ్నం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రపదజాతంలో దూషిస్తూ రోకలి బండలు ఎక్కించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని తెలిపారు. విషయం బయటపెడితే మళ్లీ కేసు పెట్టి జైలుకు పంపుతానని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ విషయంపై విచారణ జరిపి ఎస్సై ఉపేందర్‌రావు, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరాడు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

- **ప్రసాద్** మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00
- **పివిఆర్** ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
- **పివిఆర్** సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
- **పివిఆర్** ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
- **పివిఆర్** ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
- **ఐనాక్స్** జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
- **ఐనాక్స్** ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20
- **సినీపోలీస్** మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
- **సినీపోలీస్** మంత్రమాల్ - అత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
- **సినీపోలీస్** సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
- **బిగ్‌సినిమాస్** - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
- **బిగ్‌సినిమాస్** లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
- **మీరజ్** శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
- **సినీప్లానెట్** ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM
- **సినీటౌన్** ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
- **టివోలీ** సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
- **ఏషియన్** ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
- **ఏషియన్** సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
- **ఏషియన్** లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
- **ఏషియన్** శ్రీదేవి మాల్ - హన్మకొండ
- **ఏషియన్** గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
- **ఎస్2** సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా** ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

- ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ - మూసాపేట్
- ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
- ASIAN రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- ASIAN షా షహెన్‌షా - చింతల్
- PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఎ/సి - మాదాపూర్
- PVR ఎ/సి - బంజారాహిల్స్
- PVR ఎ/సి - పంజాగుట్ట
- PVR ఎ/సి - కూకట్‌పల్లి
- INOX - బంజారాహిల్స్
- INOX ఎ/సి - కాచిగూడ
- ఎ/సి - అమీర్‌పేట్
- ఎ/సి - శామీర్‌పేట్
- Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
- Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
- Cinépolis ఎ/సి - అత్తాపూర్
- TIVOLI - సికింద్రాబాద్
- Cine Planet ఎ/సి - కొంపల్లి
- మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- Cinetown సినీటౌన్ - మియాపూర్
- MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- SVC ప్రతీమ - కరీంనగర్
- ఎస్2 - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - అమీర్‌పేట్ | Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి | Cine Planet ఎ/సి - కొంపల్లి

- **అలంకార్** 70 ఎ/సి - సూర్యాపేట
- **లక్ష్మి** 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
- **తిరుమల** 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
- **శ్రీనివాస** 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
- **విశ్వరూప** 70 ఎ/సి - కొత్తగూడెం
- **రాజా** డీలక్స్ ఎ/సి - కరీంనగర్
- ASIAN **శ్రీదేవి** ఎ/సి - హన్మకొండ
- GEETHA ASIAN **గీతా** ఎ/సి - నిజామాబాద్

త్వరలో: **వెంకటేశ్వర** ఎ/సి - మర్రిపెడ, **వెంకటేశ్వర** - తిరుమలగిరి

నేడే చూడండి



పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

- PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 11.45AM, 11.00PM
- PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 11.00,4.55,10.50
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 11.00 PM
- PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 11.00,2.40,7.55
- PVR ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 11.55,2.40,5.25,10.50
- INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 10.40,7.35
- INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 10.55,7.15
- Cinemas బిగ్ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,4.40
- Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40
- Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 11.20,4.55,10.30
- Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 2.20, 7.15
- Cinépolis మంత్రామాల్ ఎ/సి- అత్తాపూర్ 10.40,3.50,10.20
- TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00, 4.40
- మీరజ్ శాలిని శివాని ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.15
- ASIAN ఎంక్యూబ్ ఎ/సి- అత్తాపూర్ 11.00,4.50

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్ | శెట్టి మల్టీప్లెక్స్ ఎ/సి - గుల్బర్గా

ముక్తా ఎ2 ఎ/సి - గుల్బర్గా | మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గా

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

- PRASADS 11.30,5.00,8.15
- PVR - మాదాపూర్ 1.00,7.25
- PVR - బంజారాహిల్స్ 4.00PM
- PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
- PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
- Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
- Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
- Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
- Cinépolis - అత్తాపూర్ 7.35PM
- TIVOLI 11.00,10.00PM
- Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
- మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
- ASIAN - ఉప్పల్ 1.45,7.45
- T ఇసిఐఎల్ - 2.15,9.15
- INOX - బంజారాహిల్స్ 2.25,7.25
- INOX ఎంపి - కాచిగూడ 4.20PM
- ASIAN - కూకట్‌పల్లి 7.30PM
- ASIAN - అత్తాపూర్ 1.30PM
- ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
- ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
- MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
- Cinetown - మియాపూర్ 2.30PM
- ASIAN - హన్మకొండ - 4.50PM
- GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
- ఎస్2 సినిమాస్ - 2.05,7.35

- **లక్ష్మీకళా సినీప్రైడ్** - మూసాపేట్ 11.30,2.30,6.15
- **విశ్వనాథ్** - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
- **మెగా** - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
- **శ్రీలక్ష్మి** - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- **జ్యోతి** - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
- **శ్రీసాయిరాం** - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
- **సుష్మ** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- **మహేశ్వరి**- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC **ప్రతిమ** - కరీంనగర్ | SVC **దేవి** - జనగాం | SVC **రామకృష్ణ** - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ట్రెండ్



న్యూ లుక్.. నయా మోడల్


● అదరగొడుతున్న వాష్‌బేసిన్లు

● వివిధ రకాలలో రెజిన్‌బౌల్స్, గ్లాస్‌బౌల్స్, పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్‌ల అమ్మకాలు

గణేశ్‌నగర్: మారుతున్న కాలానికి అనుకూలంగా ఇంటీరియర్స్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రతి ఒక్కరు తమ ఇంటిని, కార్యాలయాన్ని కొత్త లుక్‌లో ఉండేలా చూసుకుంటున్నారు. ప్రస్తుతం రకరకాల వాష్‌బేసిన్స్, పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. ఉన్నత, మధ్యతరగతి ప్రజలు ముందస్తుగానే ప్రణాళికతో నిర్మించుకునే ఇంటిలో అందంగా ఉండేందుకు వాష్‌బేషన్‌లను వాటికి అనుకూలమైన ట్యాప్స్‌ను అమర్చుకొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఎల్టా, నేషియన్, క్లిమాసింక్, కన్స్‌వేక్షన్, నిమా, డెస్సా ఆఫ్ పెడల్ స్టాల్స్ లాంటి వాష్‌బేషన్‌లు, డ్యూరవిట్ వంటి ఇంపోర్ట్‌టెడ్ ఐటమ్స్ కూడా కరీంనగర్‌లో లభ్యమవుతున్నాయి. గ్రానైట్ రాయి పైన పెట్టేందుకు అందమైన రెజిన్‌బౌల్స్, గ్లాస్‌బౌల్స్‌తో పాటు పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్ వివిధ మోడల్స్‌లో కస్టమర్స్‌ను ఆకట్టుకునే విధంగా షాప్ యజమానులు అందుబాటులో ఉంచుతున్నారు. మామూలు వాష్‌బేషన్ రూ. 1,100 నుంచి 13 వేల వరకు అందుబాటులో ఉండగా బ్రాండెడ్, ఇంపోర్ట్‌టెడ్ వాటికి ధరలు వేలలో ఉండడం అతిశయోక్తి కాదు. పవర్‌ట్యాప్స్, డైవర్ట్‌ట్యాప్స్ వివిధ రకాల్లో ఉన్నటువంటి ట్యాప్స్ సుమారు 5 వేల రూపాయల నుంచి ఆపై చిలుకు ధరల్లో అందుబాటులో ఉన్నాయి. జిల్లా కేంద్రాల్లో స్టార్ హోటల్స్, రెస్టారెంట్స్‌లలో అందరిని ఆకట్టుకునేందుకు ఇంపోర్ట్‌టెడ్ వాష్‌బేసిన్లు, ట్యాప్స్ ఏర్పాటు చేస్తున్నారు. కరీంనగర్‌లో ప్రతీ ఒక్క ఇంపోర్ట్‌టెడ్ బ్రాండెడ్ ఐటమ్స్ అందుబాటులోకి రానున్నట్లు షాపు యజమానులు తెలిపారు. ప్రస్తుతం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కస్టమర్స్ కొత్తధనం కోసం ఎరురి చూస్తూ బ్రాండెడ్ ఐటమ్స్‌ను కోరుకుంటున్నారని ,వారికి అందుబాటులోకి తక్కువ ధరలకే బ్రాండెడ్ ఐటమ్స్ అందుబాటులో ఉంచుతున్నామంటున్నారు.








నాణ్యత గల వాష్‌బేసిన్లే అడుగుతున్నారు..

జి అనంతరెడ్డి, లక్ష్మి డీలర్స్ షాపు యజమాని

గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అమ్మకాలు బాగున్నాయి. ఆనందంగా ఉంది. కస్టమర్లు వారికి నచ్చిన విధంగా వాష్‌బేసిన్లు, ట్యాప్స్‌లను వివిధ బ్రాండెడ్ కంపెనీలే అందుబాటులో ఉంచాం. హంథికేర్, జాకీవార్ లాం టి బ్రాండెడ్ కంపెనీల వాష్‌బేసిన్లు ఢిల్లీ, హైదరాబాద్ నగరాల నుంచి తీసుకొచ్చి వినియోగదారులకు అందిస్తున్నాం అమ్మకాలు పెరగడంతో ఆనందంగా ఉంది.

కొండపై గల కనకసోమేశ్వర ఆలయం వ్యూ



కమనీయం...


కనక సోమన్న కొండ అందాలు...


సోమన్న కొండపై గల ప్రకృతి అందాలు భక్తులు, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి... మెట్‌పల్లి డివిజన్‌లో అతిపెద్ద కొండపై కొలువైన కనకసోమేశ్వరుడిగా పేరుగావిస్తున్న సోమేశ్వరుడిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు పచ్చని వాతావరణం కనవిందు చేస్తోంది. గుట్ట ఎక్కే నుంచి మొదలు, మధ్య మధ్యలో, గుట్ట ఎక్కిన తరువాత కిందకు చూస్తే కనిపించే ప్రకృతి భక్తులను ఆకట్టుకుంటోంది. కొండ అందాలను 'ఆంధ్రజ్యోతి' తన కెమెరాలో ఇలా బంధించింది. -మల్లాపూర్

సోమేశ్వర దేవస్థానం




కొండ చుట్టూ ప్రకృతి అందాలు





ఆలయానికి వెళ్లే దారి



గుట్ట చుట్టూ పరుచుకున్న పచ్చదనం





ఆలయానికి వస్తున్న భక్తులు



చూపు తిప్పనివ్వని అందాలు...

నిజాం నిర్మించిన భవనం..

కళావిహీనం..

● శిథిలావస్థలో అనంతారం అతిథి గృహం... ● విలువైన ఫర్నీచర్ అపహరణ


ఇల్లంతకుంట : నిజాం ప్రభువుల కాలంలో నిర్మించిన అతిథి గృహం పాలకుల నిర్లక్ష్యం వల్ల శిథిలావస్థకు చేరుకుంది. అందులోని విలువైన వస్తువులు అపహరణ గురయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో 1960వ సంవత్సరంలో అతిథిగృహాన్ని నిర్మించారు. గ్రామంలో ప్రాజెక్టు నిర్మాణ సమయం లో అధికారులు ఈ అతిథి గృహంలోనే ఉండేవారు. గతంలో ఈ ప్రాంతానికి ఏ అధికారి, నాయకుడు వచ్చినా అతిథి గృహంలోనే బస చేసేవారు. 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండే అతిథి గృహ ఆవరణలోనే పోలీస్‌స్టేషన్ ఉండేది.. ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం, స్థానిక ప్రజాప్రతినిధుల అలసత్వం వల్ల అతిథిగృహం నిరాదరణకు గురయ్యింది. దీంతో ఇందులో ఉన్న విలువైన టేకు మంచాలు, కుర్చీలు, ఇతర వస్తువులు అపహరణకు గురయ్యాయి. గ్రామస్థులు అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకపోయినా పట్టించుకునే వారు కరువయ్యారు. అతిథి గృహంలో ఉండే వాచ్‌మెన్‌ను సైతం ప్రాజెక్టుకు అనుసంధానం చేశారు. దీంతో ఆ గృహాన్ని పట్టించుకునేవారు కరువయ్యారు. మండలంలోని అనంతగిరి సమీపంలో రిజార్వాయర్ నిర్మిస్తున్న ప్రభుత్వం అనంతారం అతిథి గృహాన్ని కూడా బాగుచేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని మండలవాసులు అభిప్రాయపడుతున్నారు.



శిథిలావస్థకు చేరిన అతిథి గృహం

అథితి గృహాన్ని బాగుచేయాలి

చల్ల నారాయణ, మాజీ నీటివినియోగదారుల సంఘు అధ్యక్షుడు



శిథిలావస్థలో ఉన్న అతిథి గృహాన్ని బాగుచేయాలి. మండలానికి ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చినప్పుడు బాగా ఉపయోగపడుతుంది. నిజాం ప్రభువుల కాలంలో నిర్మాంచిన భవనం శిథిలమై పోవడం బాధాకరం. భవనంలోని ఫర్నీచర్ అపహరణకు గురయ్యింది. స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకువెళ్లాం.

గత వైభవాన్ని పునరుద్ధరించాలి

బొల్గం రేణుక, సర్పంచ్ అనంతారం



అతిథి గృహానికి పూర్వవైభవం తీసుకరావాలి. మరమ్మతులు చేపడుతామని ఇచ్చిన హామీలు నెరవేరలేదు. అతిథి గృహాన్ని బాగుచేస్తే సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. అనంతగిరి రిజర్వాయర్‌కు సమీపంలో ఉండటం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

నిరుపయోగంగా విశ్రాంతి భవనం

● మాయమైన ఫర్నీచర్ ● పట్టించుకోని అధికారులు

ధర్మారం : ధర్మారం మండల కేంద్రంలో రాష్ట్ర రహదారి పక్కన నిర్మించిన పంచాయతీరాజ్ శాఖ విశ్రాంతి భవనం వృథాగా ఉంది. 15 ఏళ్ల క్రితం అతిథి గృహాన్ని ప్రారంభించిన అతిథులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. కనీసం పట్టించుకున్న వారే కరువయ్యారు. మండల కేంద్రంలో 10లక్షల రూపాలతో నిర్మించిన విశ్రాంతి భవనాన్ని 2002వ సంవత్సరంలో అప్పటి అటవీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. అప్పటి నుంచి అతిథి గృహాన్ని వినియోగంలోకి తీసుకురాలేదు. ఈ అతిథి గృహాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరింది. ఈ భవనం ఉన్నప్పటికీ మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు సైతం ఉపయోగించలేదు. అకస్మికంగా మండల పర్యటనకు వచ్చిన మంత్రులు, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల నాయకుల ఇళ్లల్లోకి వచ్చి వెళ్తున్నారు. దీంతో సామాన్య ప్రజలు వారిని కలసి సమస్యలను విన్నవించలేకపోతున్నారు.

అదే విధంగా అతిథి గృహంలోని ఫర్నీచర్ మాయమైంది. ఈ ఫర్నీచర్ గురించి అనేక సార్లు మండల స్థాయి అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకొక సారి జరిగే మండల సర్వసభ్య సమావేశాల్లో చాలాసార్లు ఈ అతిథి గృహం గురించి చర్చిస్తున్నా ఫలితం కానరావడంలేదు. వృథాగా ఉంటున్న ఈ అతిథి గృహంలో ఎక్కవగా పంచాయితీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అథితి గృహంలో అన్ని సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.





వృథాగా ఉన్న విశ్రాంతి భవనం

వినియోగంలోకి తీసుకురావాలి

సిరిపురం సత్యనారాయణ, ట్రస్మా నాయకుడు



వృథాగా ఉంటున్న గెస్ట్‌హౌస్‌ను వినియోగంలో తీసుకురావాలి. మండల పర్యటనుకు వచ్చిన మంత్రులు, ఉన్నతాధికారులకు ఈ గెస్ట్‌హౌస్ ఎంతో ఉపయోగపడుతుంది. అం తేకాకుండా ప్రైవేట్ సమావేశాలకు కూడా అ నువుగా ఉంది. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. గతంలో కూడా ఇక్కడి గెస్ట్‌హౌస్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఉన్నతాధికారులకు తెలియజేశాం. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలి.

మరమ్మతు చేయాలి

కాంపెల్లి రాజేశం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు



ఈ అతిథి గృహాన్ని పూర్తి సాయిలో మరమ్మతు చేయించి అందులో ఫర్నీచర్ ఏర్పాటు చేయాలి. అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని రాష్ట్ర రహదారిపై అందిరికి ఉపయోగపడేలా ఉన్న గెస్ట్‌హౌస్‌ను వినియోగించాలి.మండలానికి మంత్రులు వచ్చినప్పుడు వారికి వినతిపత్రాలు సమర్పించలేక పోతున్నాం. ఇందుకోసం చర్యలు తీసుకోవాలి.

జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

చంద్రప్రకాష్, ఇన్‌చార్జి ఎంపీడీవో



పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌ను వినియోగంలోకి తీపుకురావడం కోసం ఉమ్మడి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఇటీవల ఉమ్మడి జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో దృష్టికి తీసుకెళ్లాం. వినియోగంలోకి తీసుకురావడానికి మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తామని చెప్పారు. ప్రస్తుతం గెస్ట్‌హౌస్‌లో ఫర్నీచర్, మరమ్మతులకు కోసం ఎన్ని నిధులు అవసరమో అంచనా వేసి మళ్లీ ప్రభుత్వానికి నివేదిస్తాం.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........................
2. SGNI ▸..........................
3. FTLI ▸..........................
4. CPYO ▸..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........................
2. వేశంమాస ▸..........................
3. కాగారారం ▸..........................
4. వాదేయలం ▸..........................


చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



World Photography Day

స్మైల్ ప్లీజ్





ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
